# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

గురువారం
15.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


పాఠకులు,ప్రకటనలకర్తలు,
మిత్రులు,శ్రేయోభిలాషులకు

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు




సంక్రాంతి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు..కావున పత్రిక శుక్రవారం వెలువడదు. పునర్దర్శనం శనివారం.

# ఏది జర్నలిజం? ఎవరికి స్వేచ్ఛ?

పాత్రికేయులకు కోట్లాది రూపాయలు ఎక్కడ నుంచి వస్తున్నాయి? ఖరీదైన కార్లు,విలాసవంతమైన జీవితాలు ఎక్కడ నుంచి వస్తున్నాయి.పైరవీలు,లాబీయింగ్‌లకు అవకాశం ఎవరు ఇస్తున్నారు? ఇలా అనేక ప్రశ్నలకు సమాధానం వెతికితే ఏది మీడియానో? ఎవరికి స్వేచ్ఛనో అర్థమవుతుంది.

## ➤కార్పొరేట్ మీడియాలే నిజమైన మీడియాలా?

## ➤వారికి చీమకుడితేనే మీడియా స్వేచ్ఛనా?

- ఎన్టీవీ విలేకర్ల అరెస్ట్‌లో నిజం ఎంత?
- ఆ కథనం ప్రసారంలో కుట్ర ఉందా?
- కార్పోరేట్ మీడియాలకు మోకరిల్లుతున్న నేతలు
- వారికి చీమకుడితేనే అక్రమ అరెస్ట్‌లంటూ గగ్గోలు
- చిన్న మీడియాల జర్నలిస్టులపై దాడులు మీడియా స్వేచ్ఛకిందకి రాదా?
- జర్నలిజాన్ని ఆగం చేసింది వారే..




14

మనం చూసింది, విన్నది సమంజసమయితే అది వార్తే. ఈ పద్ధతి ఒకప్పటి జర్నలిజం. నేరుగా చూసినా.. చూడకున్నా.. విన్నా.. వినకున్నా అది ఇప్పుడు సంచలన వార్త. ఇదే నేటి జర్నలిజం. ఒక ఇద్దరు అత్యున్నత స్థాయి నేతలు ఏకాంతంగా చర్చించుకుంటే వారిద్దరు చర్చించుకున్న అంశాలు 5 నిమిషాల్లో ఇదిగో వారిద్దరు ఇలా మాట్లాడుకున్నారు అంటూ ఒక కథనం మీడి యాల్లో దర్శనమిస్తుంది. అది నిజమా కాదా? అనవసరం. నిజమని నమ్మేవాళ్ళు ఉంటారు. అబద్ధమని తిట్టేవారుంటారు.ఎవరు నమ్మి నా.. నమ్మకున్నా.. కావాల్సింది వారికి సంచలనం. ఎంత సంచలనం అయితే అంత ప్రాధాన్యత కల జర్నలిస్టులుగా సమాజంలో చెలామణి కావచ్చు. మంచి చెడు సంగతి తర్వాత . జనాల్లో నానుతున్న జర్నలిస్టులకు పార్టీల మద్దతు పుష్కలంగా దక్కుతోంది.

# ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్..

## మహిళలను కించపరిస్తే దేశానికే నష్టం: సీపీ సజ్జనార్



**హైదరాబాద్, జనవరి 14:** తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచిన కేసును విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ నడువనుంది. ఇదిలా ఉండగా.. మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్ మీడియా ఎక్స్ వేది కగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరమని అన్నారు. ఇకపై మహిళలను అవమానిస్తే సహించేది లేదని సీపీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# రెండో వన్డేలో భారత్ ఓటమి

## రాహుల్ శతకం వృథా..సిరీస్ సమం



**రాజ్‌కోట్ :** సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఆతిథ్య భారత జట్టు ఓటమిపాలైంది. రాజ్‌కోట్ ఆతిథ్యమిచ్చిన ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా నిర్దేశించిన 285 పరుగుల లక్ష్యాన్ని 47.3 ఓవర్లలోనే బాదేసిన కివీస్ రికార్డు విజయాన్ని నమోదు చేసింది. ఆ జట్టు మిడిలార్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ (117 బంతుల్లో 131 నాటౌట్, 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ శతకానికి తోడు విల్ యంగ్ (98 బంతుల్లో 87, 7 ఫోర్లు) రాణించడంతో ఆ జట్టు సిరీస్‌ను 1-1తో సమం చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు సాధించింది. టాపార్డర్ విఫలమైనా వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (92 బంతుల్లో 112 నాటౌట్, 11 ఫోర్లు, 1 సిక్స్) శతక్కొట్టగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (53 బంతుల్లో 56, 9 ఫోర్లు, సిక్స్) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. క్రిస్టియన్ క్లార్క్ (3/56) బంతితో భారత్‌ను కట్టడిచేశాడు.

# బీజేపీతో పొత్తుండదు..

## తెగేసి చెప్పిన టీవీకే



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ (దీజీ)తో చేతులు కలిపే ప్రసక్తే లేదని సినీ నటుడు విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళ గం తెలిపింది. పొత్తుల విషయంలో తమ పార్టీ గతంలో తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి ఉందని టీవీకే డిప్యూటీ సెక్రటరీ నిర్మల్ కుమార్ తెలిపారు. పొంగల్ రేసులో విడుదలకు సిద్ధమైన విజయ్ 'జననాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ రాకుండా కేంద్రం అడ్డుపడుతోందనే విమర్శలు రావడం, కరూర్ తొక్కిసలాట ఘటనపై మరోసారి విచార ణకు ఈనెల 19న హాజరుకావాలని విజయ్‌కు సీబీఐ సమన్లు పంపిన నేపథ్యంలో టీవీకే తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈనెల 12న విజయ్‌ను సీబీఐ ఆరు గంటల సేపు విచారణ చేసింది. మరు సటి రోజు కూడా విచారణకు రావాలని కోరినప్పటికీ పొంగల్ కార ణంగా ఆయన గడువు కోరారు. విచారణ అనంతరం విజయ్ తిరిగి చెన్నైకు చేరుకున్నప్పుడు నిర్మల్ కుమార్ మాట్లాడుతూ, టీవీకే సైద్ధాం తిక వైఖరిలో ఎలాంటి మార్పు లేదని చెప్పారు. తమకు బీజేపీ సైద్ధాం తిక శత్రువని, ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఆ పార్టీతో పొత్తు ఉండదని వెల్లడించారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న అన్నాడీఎంకే తోనూ కలిసేది లేదని తెలిపారు.

# శబరిమలలో మకర జ్యోతిని దర్శించుకున్న అయ్యప్ప భక్తులు

**శబరిమల:** శబరిమలకు వెళ్లిన అయ్యప్ప భక్తులకు మకర జ్యోతి దర్శనమిచ్చింది. పొన్నాం బలమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శ నమైంది. ఈ సందర్భంగా హరిహర క్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయానికి ఈ శాన్య దిశలో పర్వతశ్రేణుల నుంచి తళుక్కున మెరిసిన మకర జ్యోతిని దర్శించుకున్నారు. జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహ ర సుతుడైన అయ్యప్పను స్మరిస్తూ స్వామి యే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండ లపై దేవతలు, రుషులు కలిసి భగ వంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చ కులు స్వామివారికి



అలంకరించారు. అ నంతరం మూల మూర్తికి హారతినిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాం బలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు శబరిమలకు భారీగా తరలివచ్చారు.

# క్రీడలతో ఐక్యతకు నాంది

## క్రీడలు గ్రామీణ యువతకు స్ఫూర్తి

## కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి

వాస్తవం : ధర్మసాగర్

గ్రామీణ యువతను క్రీడల వైపు ఆకర్షించే ఇలాంటి టోర్నమెంట్లు సమాజానికి ఎంతో అవసరమని కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.బుధవారం ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో నిర్వహించిన ముప్పారం ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఫైనల్ మ్యాచ్‌ను ఉత్సాహంగా వీక్షించిన ఏసీపీ,విజేత జట్టుకు బహుమతులు అందజేసి క్రీడాకారులను అభినందించారు.ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన అరవింద్ టీం కి మొదటి బహుమతి రూ.10వేల నగదు తో పాటు షెల్డ్, రన్నరప్ రూ.5వేల నగదు ను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్, ఉప సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ పెద్ది





శ్రీనివాస్,కందుకూరి ప్రసాద్, నాయకులు మహేందర్ రెడ్డి,కోతి సాంబరాజు,అన్నం అశోక్,రమేష్ రెడ్డి,అన్నం లక్ష్మి నారాయణ,సిద్దెంకి రవీందర్ పాల్గొన్నారు.

# దేశాయిపల్లిలో ముగ్గుల పోటీలు



## విజేతలకు సర్పంచ్ కంకణాల రజిత

## బిరమేష్ బహుమతులు

వాస్తవం : తంగళ్ళపల్లి

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండలం దేశ పల్లి గ్రామంలో బుధవారం నూతన సర్పంచ్ కంకణాల రజిత- రమేష్, ఉపసర్పంచ్ సిరిసిల్ల సురేష్ ల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలకు భారీ స్పందన లభించింది. ఈ పోటీల్లో మొదటి బహుమతి కంకణాల లత, రెండవ బహుమతి మాస్కుది సుప్రియలు గెలుపొందగా సర్పంచ్ కంకణాల రజిత-రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వి శ్రీధర్ రావు, ఎస్ దేవయ్య, గట్టు ఎల్లారెడ్డి, మల్యాల అశోక్, రమేష్, కె లత, జగ లక్ష్మి, మాధవి, కంకణాల ఐలయ్య,బాలు, దుర్గయ్య,పంజా బాలరాజు, గ్రామ ప్రముఖులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.


నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిర్భయమైన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

కావలెను
రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110


# వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి

## 19న జరిగే నిరసన కార్యక్రమంలో

## కార్మికులు,కర్షకులు పాల్గొనాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

## బూడిద గణేష్

వాస్తవం : మంథని

బుధవారం మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి వి బి జి రాంజీ పథకాన్ని తీసుకువచ్చిందని ఈ పథకం అమలయితే గ్రామీణ ప్రాంతంలో పేదలు పని హక్కును కోల్పోతారని అన్నారు.ఈ పథకానికి నిధులు తగ్గించి పనులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పి కూలీలతో కాకుండా యంత్రాల ద్వారా పనిచేస్తారని అన్నారు.దీనివల్ల వ్యవసాయ కార్మికులకు పని దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతంలో ఉపాధి లేకుండా చేస్తున్న ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.



# బోగి మంటల్లో కాంగ్రెస్ పార్టీ హామీలు పత్రులను కాలుస్తూ నిరసన

## కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం

## నమ్మిన ప్రజలను నట్టేటాముంచడం వారి నైజం

## మోసపూరిత కాంగ్రెస్ పార్టీ పాలనను

## చరమగీతం పాడాలి

## రామగుండం మాజీ ఎమ్మెల్యే

## కోరుకంటి చందర్

వాస్తవం : గోదావరిఖని

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం...అబద్దాల ప్రచారాలతో అమలు కాని హామీలను ఇచ్చి అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేసి వారిని అరిగోస పెడుతుందని మోసపూరిత కాంగ్రెస్ పార్టీ కి చరమగీతం పాడాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బోగి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 420 హామీలు పత్రులను బోగి మంటల్లో వేసి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు



కంటి చందర్ బీ.ఆర్.ఎస్ శ్రేణులు వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ఓటేస్తే ప్రజలను నట్టేటా ముంచారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతు రాజ్యం తీసుకువచ్చేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. రెండు ఎళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతాంగానికి కన్నీళ్లే మిగిలాయన్నారు. కేసీఆర్ హాయంలో రైతులకు రైతుబంధు రైతు బీమా సకాలంలో ఎరువుల పంపిణీ 24 గంటల ఉచిత కరెంటు అందించి రైతుల కళ్లల్లో ఆనందం నింపారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు కళ్లల్లో కన్నీరు మాత్రమే మిగిలిందని, రైతులను రోడ్డు మీదకు తీసుకువచ్చిన ఘనత రేవంత్ సర్కార్ దక్కుతుందని యూరియా కోసం రోజుల తరబడి దుకాణాలు ముందు ఎదురుచూడాల్సిన దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో వచ్చిందన్నారు. రామగుండం లో రెండు సంవత్సరాలుగా కమీషన్లు కుల్చివేతలు చిరువ్యాపారులను రోడ్డుమీద తీసుకువచ్చారే తప్ప ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు.మోసపూరిత కాంగ్రెస్ పార్టీ పాలన ను చరమగీతం పాడాలనీ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా బీ.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలువాలన్నారు.ఈకార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాముకుంట్ల భాస్కర్, జనగామ కవిత సరోజిని,నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు జక్కుల తిరుపతి, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్ సంహచలం రత్నకర్ జిట్టవేన ప్రశాంత్ సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ కొడి రామకృష్ణ భానుచందర్ ఆవునూరి వెంకటేష్ కనకరాజ్ పవన్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

## తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్ యూజే-ఐ)

వాస్తవం : జయశంకర్ భూపాలపల్లి

సీనియర్ జర్నలిస్టులైన దొంతు రమేష్,చారి,సుధీర్లను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూజే-ఐ) తీవ్రంగా ఖండిస్తుందని టిఎస్ జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీం దర్ లు బుధవారం పత్రిక సమావేశంలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అరెస్టులు మీడియా స్వేచ్ఛను హరించే చర్యలని అన్నారు. ఈ అరెస్టుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం, మీడియా స్వేచ్ఛగా రాయొద్దు, ప్రభుత్వాన్ని ప్రశ్నించొద్దు, అధికారంలో ఉన్నవారి మీద కథనాలు రాస్తే జైలు తప్పదు అని చెప్పాలనుకుంటున్నట్టుగా ఈ చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఒక



పత్రికలో లేదా మీడియాలో ఒక అంశంపై కథనం వచ్చినప్పుడు, అందులోని నిజానిజాలపై అధికారులు విచారణ జరిపించాలి. కానీ ఆ అంశాన్ని బయటికి తీసుకొచ్చిన జర్నలిస్టుల మీదే కేసులు పెట్టి వేధించడం ప్రజాస్వామ్యంలో ఎక్కడా సమంజసం కాదన్నారు. అనేక సోర్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఆధారంగానే కథనాలు తయారవుతాయన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన మంత్రులు, అధికారులు మీద ఆరోపణలు వస్తే, ఆ ఆరోపణల నిజానిజాలు నిగ్గు తేల్చాల్సింది ప్రభుత్వం,తప్పు ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి కానీ ఆ పని చేయకుండా, జర్నలిస్టుల మీద పడి కేసులు పెట్టడం అంటే, ప్రభుత్వంలో ఉన్నవారు ఏం చేసినా చెల్లుతుందనే సంకేతాన్ని ప్రజలకు ఇవ్వడమేనని చెప్పారు. ఏ వ్యక్తిగత ఫిర్యాదు లేకుండా,ఆ కేసులో పేర్లు లేకున్న కేవలం ఒక సంఘం ఫిర్యాదును ఆధారం చేసుకొని జర్నలిస్టులను అరెస్ట్ చేయడం పూర్తిగా తప్పని, ఇది చట్టం కాదనీ, ఇది భయపెట్టే ప్రయత్నం అన్నారు. ప్రభుత్వం ఈ కేసును వెంటనే ఎత్తివేసి, జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛపై దాడులు ఆపకపోతే పెద్ద జర్నలిస్ట్ ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శులు కడపాక రవి, పల్నాటి రాజు, మారెపల్లి చంద్ర మౌళి, భూపాల్, జగన్, కారుకూరి సతీష్, మహేందర్ పాల్గొన్నారు.

# 18వ వార్డు రామాలయం వద్ద కైట్స్ ఫెస్టివల్

## కాశమైన సందీప్ కుమార్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డు రామాలయం వద్ద కైట్స్ ఫెస్టివల్ ను కాశమైన సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలు చైనా మాంజా వాడకూడదని గాలిపటాలు ఎగరవేయడంలో జాగ్రత్తగా ఉండాలని సంతోషకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని తెలిపారు.పిల్లలకు ఉచితంగా గాలిపటాలు, దారం చక్రాలు అందించినందుకు కాశమైన సందీప్ కుమార్ ని గాడిపల్లి భాస్కర్ బిజెపి నాయకులు అభినందించారు. ఈ కార్య



క్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, ఎల్లురామిరెడ్డి, కుడికియాల రాములు, కమ్మరి శ్రీను, వెంకట్ రెడ్డి, నాయిని సందీప్, నరసింహ ముదిరాజ్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, నాగు ముదిరాజ్, కాళ్ల సాయి, హరి, వెంకటేష్, కాశమైన ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మరిల్లు కట్టి..... పిల్లల ముచ్చట తీర్చి

వాస్తవం : దౌల్తాబాద్

సంక్రాంతి అంటే సంబురాల అంబరం. పాడి పంటలతో ఇళ్ళు కళకళలాడుతుండగా, పిండి వంటలతో, పిల్లల ఆటపాటలతో పల్లెలు ఆనందాల హరివిల్లులా దర్శనమిస్తాయి కానీ ఉరుకుల పరుగుల ప్రస్తుత తరుణంలో ఎవరికి సమయం దొరకడం లేదు. మాట వరుసకు పండగ జరుపుకోవడం తప్పితే అసలైన సంబరం కనిపించడం లేదు. ముఖ్యంగా మట్టితో బొమ్మరిల్లు కట్టి, గురుగులతో పిల్లల ఆట అదో మరువలేని జ్ఞాపకం. పల్లెల్లో బొమ్మరిల్లు ఆనవాలు కరువైన తరుణంలో మండల పరిధిలోని శౌరీపూర్ గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు చెన్న రాజు తమ పిల్లల కోసం మట్టితో బొ



మ్మరిల్లు కట్టి, సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలి అంటే రేపటి తరానికి వాటి గొప్పదనం తెలియజెప్పాలని కోరారు. ఆనాటి జ్ఞాపకాలు అసలైన ఆనందాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సన్మానం

వాస్తవం : మంథని

మంథనిలోఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసుకున్న మీడియా ప్రతినిధులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సన్మానించారు. బుధవారం మంథనిలోని రాజగృహాలో ఆయనను మీడియా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలువగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతోసన్మానించారు.ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని,ప్రజలను చైతన్యం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు.ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల



ను పరిష్కరించడంలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం నూతనంగా ఏర్పాటైన క్లబ్ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు.

# మంథని మండల ముకాస యువత అధ్యక్షుడిగా దండే రాకేష్ ఎన్నిక



వాస్తవం : మంథని

బుధవారం మంథనిలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బండి సంజీవ్,జిల్లా అధ్యక్షులు తొగరి సురేష్ ఆదేశాలతో మంథని మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బుద్దార్థి సత్యనారాయణ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం యూత్ అధ్యక్షున్నిగా దండే రాకేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమములో ముకాస మండల అధ్యక్షులు మాట్లాడుతూ...మున్నూరు కాపు రైతుల సమస్యలపై,విద్యార్థుల సమస్యలపై,బిసి రిజర్వేషన్ల కోసం పోరాడి మన సమస్యలను ముందుండి పరిష్కరించే దిశగా పనిచేయాలని నూతనంగా ఎన్నికైన యూత్ కమిటికి దిశనిర్దేశం చేశారు.ఈకార్యక్రమములో ఎక్లాస్ పూర్ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్,ఈసంపెల్లి ప్రసాద్,కాసర్ల శ్రీనివాస్,భద్రపు శ్రీనివాస్,రావుల స్వామి,బుద్దార్థి లక్ష్మణ్,బండి శంకర్,నరేష్,ఎడ్ల తిరుపతి,చిగురు రాములు,రాజు మున్నూరు కాపు సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

వాస్తవం : రామగిరి



తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ ప్రజలందరికీ, జిల్లా ప్రజలందరికీ,రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వకంగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ సందర్భంగా మీరు మీ కుటుంబ సభ్యులందరూ కూడా సంతోషంగా ఉండాలని,మీ జీవితాల్లో మరింత వెలుగు నిండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ మీకు మీ కుటుంబ సభ్యులందరికీ మా మిత్రులకి,అక్క చెల్లెలకి,మా అన్నలకి తమ్ములందరికీ హృదయపూర్వకంగా మా తరపున,మా ప్రభుత్వం తరపున హృదయపూర్వక భోగి,సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం

వాస్తవం : మంథని

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలోని మహిళలకు బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొని వివిధ రకాల రంగవల్లులతో అలరించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంథని మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి,మంథని మాజీ సర్పంచ్,ఎంపీటీసీ ఓ డ్యాల ప్రవళిక శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి కొమురోజు సరిత,ద్వితీయ బహుమతి చేమంతుల శ్రీవాణి,తృతీయ బహుమతి ఎస్ మనస్విలకు బహుమతులు ప్రధానం చేశారు. అంతేకాకుండా పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు



మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ముగ్గులతో మన ముంగిల్లు కళకళలాడుతాయని ప్రతి ఒక్కరు కూడా రంగు రంగుల ముగ్గులు ఇంటి ముందట చిన్నాపెద్దా తేడా లేకుండా వేస్తారని అన్నారు. పాల్గొన్న మహిళలందరికీ భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గెలుపొందిన విజేతలను అభినందించారు.

# దాతల సహకారంతో పేదలకు అన్నదానం

### అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మిన్న
### 1729 వ రోజుగా అన్నదానం
### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1729 వ రోజుగా బుధవారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతగా కోడూరి శంకరయ్య వర్ధంతి సందర్భంగా కోడూరి నాగరాజు -రేఖ దంపతులు, చిన్నారులు మహాన్ తేజా, సాయిశ్రీ లు, శాశ్వత దాతలు డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు- స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న -సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ -జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్ల ప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష - సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయి



కృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. అన్నం పర బ్రహ్మస్వరూపం, అన్ని దానం కంటే అన్నదానం మిన్న. మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు, ఇతర త్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, 92469 39388 నంబర్ కు సంప్రదించాలని, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్, ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పసుల శ్రీనివాస్, చిరంజీవి పాత రుషీకేష్,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

### ఎస్ఐ వెంకట్ రెడ్డి ...ఆటో డ్రైవర్లకు
### ఎరైవ్ ఎలైవ్ పై అవగాహన

వాస్తవం : అడ్డగూడూరు

వాహనదారులు రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ ఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏరైవ్ ఏలైవ్ 2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేసేటప్పుడు ఓవర్ స్పీడ్ వెళ్లి ప్రమాదాలు చేయవద్దని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, ప్రయాణికులతో మంచిగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని, వాహనాలకు ఇన్సూరెన్స్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలని,ఓవర్ స్పీడ్ వాహనాలు నడపొద్దని సూచిం




చారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూజారి వనజసైదులు గౌడ్, ధర్మారం,లక్ష్మీదేవికాల్వ ఆటో యూనియన్ అధ్యక్షులు కన్నెబోయిన నర్సయ్య , పరమేష్, ఉమేష్, శివ, ప్రశాంత్,వెంకటేశ్వర్లు, సురేష్ , ఆటోడ్రైవర్లు, గ్రామ పెద్దలు,యువకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు తదినంతరం ఆలయ కమిటీ సభ్యులు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వద్ గ్రామ సర్పంచ్ శ్రీ రెడ్డిమల్ల సదానందం ఉప సర్పంచ్ కోన్ని శ్రీధర్ మాజీ సర్పంచ్ లు రంగు శ్రీనివాస్ నవీన్ రావు ముకేశ్ బీజేపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం




వాస్తవం : దౌల్తాబాద్

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సర్పంచ్ గంగాధరి స్వప్న స్వామి అన్నారు. బుధవారం సూరంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. యువత క్రీడలతోపాటు అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని తెలిపారు. అనంతరం రన్నర్, విన్నర్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాటి సాయి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ఘనంగా గోదాదేవి కళ్యాణం



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో బుధవారం ఘనంగా గోదాదేవి కళ్యాణ వేడుకలు జరిగాయి. భోగి సందర్భంగా దేవాలయంలో అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపీవీ రావు,ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్ తోపాటు భారీగా భక్తులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను చెత్త బుట్టలో పడేసిన మున్సిపల్ అధికారులు

## ప్రజాస్వామ్యంపై అధికారుల ఆటలు
## ఓటర్ లిస్టుల గందరగోళంతో
## ఎన్నికల వ్యవస్థకే మచ్చ

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్-- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే రీతిలో అధికారులు తయారు చేసిన ఓటర్ లిస్టులు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఒకే ఇంటిలో నివసించే కుటుంబ సభ్యుల ఓట్లను వేర్వేరు వార్డులకు చీల్చి, భార్య--భర్తలు, పిల్లలను విడదీసి నమోదు చేయడం ద్వారా ప్రజాస్వామ్యపు మౌలిక హక్కులకే గజ్వేల్ మున్సిపల్ అధికారులు ముప్పు తెచ్చారని తీవ్ర స్థాయిలో విమర్శించిన బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, బిజెపి నాయకులు టెలికాం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ ఘోర తప్పిదాలను సరిచేయాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడమే కాకుండా,



ప్రజాప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదులను చెత్త బుట్టలో వేసిన దృశ్యాలను సాక్ష్యాలతో తాము సేకరించామని బీజేపీ నేతలు తెలిపారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, ఎన్నికల వ్యవస్థను దెబ్బతీసే నిరంకుశ ధోరణికి నిదర్శనమని వారు మండిపడ్డారు.ఓటర్ లిస్టు సవరణ పేరుతో ప్రజలను మోసం చేస్తూ, ఇష్టారాజ్యంగా జాబితాలను రూపొందించడం ద్వారా ఎవరి ఆదేశాలతో ఈ గందరగోళం సృష్టించారన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నాయని బీజేపీ ఆరోపించింది. ప్రజల ఓటు హక్కును తుంగలో తొక్కేలా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు తప్పులతడకలతో రూపొందించిన ఓటర్ లిస్టును తక్షణమే రద్దు చేసి, పూర్తిస్థాయి సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఉండేలా పారదర్శక ప్రక్రియను అమలు చేయాలని కోరారు. లేకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి, రానున్న మున్సిపల్ ఎన్నికలను అడ్డుకుంటామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే ఈ అధికారుల ధోరణికి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, గజ్వేల్ ప్రజలు ఈ అన్యాయాన్ని సహించబోరని బీజేపీ నాయకత్వం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎల్లు రామ్ రెడ్డి, కుడిక్యాల రాములు, పేర్ల శ్రీనివాస్, గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, చెప్యాల వెంకట్ రెడ్డి, నాయిని సందీప్ కుమార్, మదుగురి నరసింహ, వడ్డేపల్లి ప్రసాద్, కాశమైన సందీప్, బారు అరవింద్, నాగు ముదిరాజ్, మఒద వెంకట్, దువ్వల రాజు యాదవ్, హరి కుమార్ బాస్కర్ రెడ్డి దయాకర్ రెడ్డి, పోకల ప్రభాకర్, కర్ణకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి అరుణ్ యాదవ్, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**వాస్తవం : దౌల్తాబాద్**

సంక్రాంతి పండుగ సందర్భంగా సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులు ఆయా గ్రామాల్లో మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగానే మండల పరిధిలోని తిమ్మక్కపల్లి. అనాజీపూర్. వీరారె రెడ్డి పల్లి తో పాటు తదితర గ్రామాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉదయం మహిళలు రంగురంగుల ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం అందజేశారు. కాగా తిమ్మకపల్లి గ్రామంలో సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి. గ్రామ యువత నాయకులు యాదగిరి తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి ముగ్గుల పోటీల సందర్భంగా ఏర్పాటుచేసిన కా



ర్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్ ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



**వాస్తవం : అడ్డగూడూరు**

మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఉద్యోగ సహకార సంఘమును బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఎస్ కే అబ్బాస్అలీ , నూతన అధ్యక్షులుగా కంచుగట్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా దామెర్ల వీరయ్య, కోశాధికారిగా బొమ్మగాని భద్రయ్య, ఉపాధ్యక్షులుగా బండి బిక్షం, కంచుగట్ల రాధిక, కార్యదర్శులుగా కేసారపు ఆంజనేయులు, శివకోటి వరప్రసాద్, ఇతర కార్యవర్గ సభ్యులుగా కానుగుల రాము,కందుకూరి అంజయ్య, కంచుగట్ల వెంకన్న , పొన్నాల రమేష్, బొమ్మగాని వీరెందర్, దామెర్ల వెంకన్న, బండి వినయ్, కేసారపు రవి, బండి నర్సయ్య, బండి నాగరాజు, ఒర్సు సంతోష్ , కంచుగట్ల శ్రీశైలం,పొన్నాల శేఖర్, బండి విక్రమ్, పొన్నాల భగత్ , అనంతుల అశోక్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.అరైవ్.... అలైవ్ కార్యక్రమంలో భాగంగా చందుర్తి గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించి, యువత, క్రీడాకారులకు, ప్రజలకు రోడ్డు ప్రమాదాలు,నివారణ చర్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత్రికేయులకు ఏది భరోసా!

**ఆత్మకూరు మండల రిపోర్టర్ పెరుమాండ్ల శ్రీనివాస్**

**వాస్తవం : ఆత్మకూర్**

పాత్రికేయులుగా పనిచేస్తున్న వారందరికీ సామాజిక ఆర్థిక భరోసా మాదిరిగా పెన్షన్ సదుపాయం కల్పించాలని వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల వర్కింగ్ రిపోర్టర్ పెరుమాండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత్రికేయుల సమస్యల గురించి వారు మాట్లాడుతు సంక్షేమ పథకాలతో పేరుపొందిన తెలంగాణ రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమాన్ని మాత్రం పక్కన పెడుతున్నట్లు ఉందని అన్నారు.ఉద్యోగ భద్రత, నెలవారీగా వేతనం వస్తుందన్న గ్యారెంటీ లేకుండా జీవితాన్ని గడిపే పాత్రికేయులు ఎక్కువగా మంది ఉన్నారనీ,మన రాష్ట్రంలో అక్షరాన్నే నమ్ముకుని ఉన్న వేలాదిమంది పాత్రికేయులు ఉన్నారని,నిజానికి,మన రాష్ట్రంలో తప్ప దేశంలో మరో 19 రాష్ట్రాలు పాత్రికేయులకు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. మధ్యప్రదేశ్ ప్రభుత్వం అత్యధికంగా నెలకు రూ.ఇరవై వేల చొప్పున పెన్షన్. 60 ఏళ్ళు పైబడిన పాత్రికేయులకు అందజేస్తోంది.అసోం నెలకు రూ.ఐదు వేలు,ఛత్తీస్గఢ్ పది వేలు,గోవా పది వేలు, హరియాణా పది వేలు,మన పొరుగునే ఉన్న కర్ణాటక పది వేలు,కేరళ పదకొండు వేలు చెల్లిస్తున్నాయి.పంజాబ్ లో పన్నెండు వేలు, రాజస్థాన్ లో పదిహేను వేలు, తమిళనాడులో పన్నెండు వేలు ,త్రిపురలో పది వేల చొప్పున విశ్రాంత జీవితం గడుపుతున్న పాత్రికేయులకు పెన్షన్స్ అందచేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం వందల కోట్ల నిధులతో లక్ష లమందికి సామాజిక పెన్షన్లు అందచేస్తున్నాయి.అయితే అరకొర ఆదాయంతో జీవితాన్ని గడుపుతున్న పాత్రికేయులకు పెన్షన్ వసతి కల్పించడానికి మాత్రం ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయని,తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో పాత్రికేయులకు పెన్షన్ ఇస్తామంటూ వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుంది.ప్రభుత్వం ఇప్పటికైనా ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లు పెన్షన్ విధానాన్ని మన రాష్ట్రంలో అక్షరాన్ని నమ్ముకొని,సమాజానికి మార్గదర్శనం చేస్తున్న పాత్రికేయులకు పాలకులు అందనివ్వాలనీ వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.



# ప్రయాణికుల భద్రతపై అవగాహన సదస్సు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రతి పౌరుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం హరిదాస్ నగర్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను పూర్తిగా తగ్గించగలమని తెలిపారు.అనంతరం ఎస్ఐ కె. రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లు నడిపేవారు సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# వేములవాడ రాజన్న దేవాలయం, పట్టణ అభివృద్ధి ముందుకు సాగుతోంది

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధి ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు.వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.....వేములవాడ పట్టణం, దేవాలయ అభివృద్ధి లో భాగంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ఇప్పటికే 150 కోట్లతో అభివృద్ధి చెందుతుందని, 47 కోట్లతో రోడ్ వెడల్పు కార్యక్రమం జరుగుతుందని, పట్టణ సుందరీకరణలో భాగంగా 2 కోట్ల 65 లక్షలతో బైపాస్ రోడ్ లో కొత్తగా సెంట్రల్ లైటింగ్,పట్టణంలో అన్ని కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ ల కోసం 4 కోట్లు కేటాయించడం జరిగిందని,1 కోటి 40 లక్షలతో గుడి చెరువులో బోటింగ్ కి ఏర్పాటు చేయబోతున్నామని, కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం, బీసీ భవన్ కోసం, గిరిజనల కోసం ఎస్టీ భవనం కోసం,క్రిస్టియన్ ల కోసం, ముస్లిం సోదరులకు పెండింగ్ లో ఉన్న షాది ఖాన్ భవనం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని,పట్టణం, రాజన్న ఆలయ అభివృద్ధి యే ధ్యేయమని అన్నారు.వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ ఆశీస్సులు మా ప్రభుత్వానికి అందివ్వాలని పట్టణ ప్రజలను కోరారు. గంగమ్మ తల్లి దేవాలయం కి బ్రిడ్జి నిర్మాణం లేక పోవడం వలన గతంలో మాట ఇచ్చాము, ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశామని తెలిపారు.ఎన్నికలు రాగానే ప్రజలను తప్పుదోవ పట్టించే వారు ఉంటారు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,ప్రతిపక్షాల గందరగోళ ప్రకటనల తో మోస పోవద్దని సూచించారు.వేములవాడ మున్సిపల్ లో ఓ సారి బిఆర్ఎస్, మరోసారి బీజేపీ కి అవకాశం ఇచ్చారు ఏం అభివృద్ధి చేశారని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.రెండేళ్ల లో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులు చూసి ఒక్క సారి కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ లో అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో వైభవంగా ముగ్గుల పోటీలు



## గ్రామీణ మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీ వేదిక

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.గ్రామీణ కళలకు, మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం సృజనాత్మక కు వేదిక గా నిలిచాయని నిర్వాహకులు అన్నారు.ఈ ముగ్గుల పోటీల్లో గ్రామానికి చెందిన సుమారు 30 మంది ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రంగురంగులతో ముగ్గులు వేసి ప్రతిభ చూపారని అన్నారు.విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాపిల్ల శంకర్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లపు దివాకర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ పాలకవర్గం పనితీరు అభినందనీయం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పాలకవర్గం పనితీరు అభినందనీయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు.సంక్రాంతి సందర్భంగా కొత్తపేట సర్పంచ్ ఊరడి నరేష్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ....కొత్తపేట చిన్న గ్రామమైనప్పటికీ సంక్రాంతి సందర్భంగా ప్రతి ఇంటి ఆడపడుచులు ముగ్గుల పోటీలో పాల్గొని అందమైన ముగ్గులు వేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిట్టల రాజు, మాజీ సర్పంచ్ పిట్టల లాస్య -ప్రసాద్, వార్డు సభ్యులు ఊరడి అనిత,దానవేణి రాణి, ఊరడి పూజ,గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

# మరిపెడలో అంబరాన్నంటిన సంక్రాంతి ముగ్గుల పోటీలు

## ముగ్గులను సందర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



వాస్తవం : మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. రంగురంగుల ముగ్గులతో పండుగ వాతావరణంలో కలకలలాడింది. ముగ్గుల పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సందర్శించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ పండుగలను సంతోషంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపాల్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి, గంధసిరి అంబరీష,మరిపెడ టౌన్ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ గుండ గాని వెంకన్న, వేణు, గుగులోతు రవి, జరుపుల విజయ్, పాల్గొన్నారు.

# పోదాంపద కొండపోచమ్మ జాతర

### 19 నుంచి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం
### ఉగాది వరకు వైభవంగా జాతర
### ముస్తాబైన దేవాలయం
### ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ

వాస్తవం : జగదేవపూర్

పచ్చని పొలాలు.. పక్షుల కిలకిలలు.. ఎత్తయిన నల్లని గుట్టలు.. పల్లె జనానికి కోరిన కోర్కులు తీర్చే కల్పవల్లి. కొండపోచమ్మ దేవాలయం ఉత్సవాలకు ముస్తాబైంది. కొమురవెల్లి మల్లన్నకు కోటి దండాలు.. కొండపోచమ్మకు ముక్కోటి దండాలు.. కరుణించి కాపాడే తల్లి పోచమ్మ.. శతకోటి దండాలు.. అంటూ భక్తులు అమ్మవారి నామస్మరణతో దర్శించుకుంటారు. మూడు నెలల పాటు అంగరంగ వైభవంగా కొండపోచమ్మ జాతర కొనసాగుతుంది. తెలంగాణలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ కొండపోచమ్మ దేవస్థానం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ నర్సపూర్ గ్రామానికి ఉత్తర దిశలో ఉంది. కొండపోచమ్మ నామంతో జగన్మాత శీలాదేవి భక్తుల పూజలందుకుంటుంది. ఈ నెల జనవరి 19 వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభమై మూడు నెలల వరకు ఉత్సవాలు కొనసాగుతు మర్చి 19 నెల వరకూ జరుగుతాయి. జాతరకు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు ఉమ్మడి వరంగల్, నల్గొండ. కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి భక్తులు తరలివస్తారు.ఆలయచరి





త్ర..కొండపోచమ్మ ఆలయం హైదరాబాద్- కరీంనగర్ రాజీవ్ రహదారి మధ్యగల కొండకండ్ల గ్రామం నుంచి 16 కిలో మీటర్ల దూరంలో ఉంది. సంతానం లేనివారు అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మ వారు చేర్యాల మండల పరిధి కొమురవెల్లి మల్లికా ర్జునస్వామికి చెల్లెలని ప్రతీతి, కొన్ని వందల ఏళ్ల క్రితం కొండపోచమ్మ కూడా కొమరవెల్లిలోనే ఉండేదని భక్తుల నమ్మకం. ఒక సందర్భంలో అలిగి తీగుల్ నర్సపూర్ లోని అడవుల్లో స్థిరపడగా అన్న మల్లన్న తన సోదరి పోచమ్మ జాడ తెలుసుకొని వస్తాడు. ఇంటికి పోదామని కోరగా ఆమె మొండికే యడంతో, మల్లన్న ఏం వరం కావాలో కోరుకోమ న్నాడట. అప్పుడు పోచమ్మ కొమరవెల్లికి వచ్చే ప్రతీ భక్తుడూ తన వద్దకు వచ్చి దర్శనం చేసుకునేలా వర మివ్వాలని కోరిందట. అలా మల్లన్న ఇచ్చిన వరంతో కొమరవెల్లి కొచ్చే యాత్రికులు కొండపోచమ్మను దర్శించుకుంటారు.ఏర్పాట్లు పూర్తి...ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని వస తులు కల్పించామని కొండపోచ్చమ్మ దేవాలయ కార్యనిర్వహణ అధికారి రవి కుమార్, చైర్పర్సన్ కప్పర అనుగీత హరిప్రసాద్ రావు తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్, జనగామ బస్ డిపోల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారన్నారు. ఆది,సోమ, మంగళవారాల్లో ఉత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. అవాంచనీయ సంఘటనలూ జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జగదేవ్ పూర్ ఎస్ఐ కృష్ణ రెడ్డి తెలిపారు. ఆకర్షించే లష్కర్ బోనాలు....జాతరకు వచ్చే భక్తులు దేవాలయం వద్ద ఉన్న చెరువులో పుణ్యస్నానాలాచరించి అమ్మవారిని దర్శించుకుంటూరు. అమ్మవారి బోనాన్ని పసుపు, కుంకుమలతో అమ్మవారి సన్నిదికి తెస్తారు. వాటిలో రాష్ట్ర రాజధాని హైద్రాబాద్, సికింద్రాబాద్ భక్తులు తెచ్చే బోనాలు ప్రత్యేక ఆకర్షణ. అలంకరించి ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి తెస్తారు.

# ఘనంగా గోదారంగనాథుల కళ్యాణం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గోదారంగనాథుల కళ్యాణం ఘనంగా జరిగింది అర్చకులు వేణుగోపాల చారి నవీన్ చారి శివ శాస్త్రి లు ఉదయం స్వామి వారి వేడుకోలు నిర్వహించి అనంతరం శివాలయం సమీపంలోని కళ్యాణమండపంలో కళ్యాణం నిర్వహించారు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగే గోదారంగనాథుల కళ్యాణానికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నుండి తలంబ్రాలు పట్టు వస్త్రాలు పంపించడం జరిగింది గ్రామస్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం ఆలయ కమిటీ చైర్మన్ మోతె లక్ష్మారెడ్డి ఎల్లారెడ్డి



పేట సీఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్సై రాహుల్ రెడ్డి సర్పంచ్ లు ఎలగందుల నరసింహులు కల్లూరి బాపురెడ్డి చిర్రం నాగరాజు డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ దేవాదాయశాఖ రిటైర్డ్ కమిషనర్ నునుగొండ మల్లయ్య మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు మాజీ పి ఎస్ ఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి నాయకులు నిమ్మ సుధాకర్ రెడ్డి లదునూరి హనుమాన్లు మోతే మల్లారెడ్డి బచ్చు విట్టల్ బొమ్మిడి రాజలింగం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోదా రంగానాయకుల స్వామి కళ్యాణ మహోత్సవం

### తరలివచ్చిన భక్తజనం, అన్నదానం

వాస్తవం : చందుర్తి

ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర ఆలయంలో బుధవారం శ్రీ గోదా రంగనాథుల స్వామి వారి కళ్యాణం ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణ చారి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా వైభోగంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ కళ్యాణానికి వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు వచ్చి స్వామివారి కళ్యాణం తిలకరించారు స్వామి వారి కళ్యాణ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో మకర సంక్రాంతికి ఒక రోజు ముందు గోదా రంగనాథ్ కళ్యాణం నిర్వహించ



డం చాలా ఆనవాయితీ వస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు ఈ కళ్యాణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వామివారి అష్టైశ్వర్యాలు ఉండాలని ఆలయ అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తకొండకు బయలుదేరిన ఎడ్లబండ్లు





వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలం కరీంపేట గ్రామం నుండి వరంగల్ జిల్లాలో నిర్వహించే కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరకు ఎడ్లబండ్లు ఊరేగింపుగా బయలుదేరాయి. గ్రామంలో అంకతి రాజయ్య కుటుంబ సభ్యులు ఆనవాయితీగా ప్రతి సంవత్సరం ఎడ్లబండ్లను కట్టుకొని ఊరేగింపుగా భోగి రోజున కొత్త కొండకు బయలుదేరుతారు. ఈ క్రమంలో గ్రామస్తులు బండ్లబత్రీశ్రీవద్దకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.ఊరేగింపులో డప్పు దరువులతో, శివసత్తుల పూనకాలతో, కాగడాల వెలుగులతో శోభాయమానం సంతరించుకుంటుంది. ఈ కార్యక్రమంలో అంకతి భద్రయ్య, అంకతి కనకయ్య, అంకతి కుమారస్వామి, అంకతి ఐలయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మపురం గ్రామంలో ముగ్గుల పోటీలు



వాస్తవం: మాడుగులపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగుల పల్లి మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు పోటీల్లో పాల్గొన్న మహిళలకు దాతలు మొగుళ్ల రవి, నూనె రాంబాబు లు బహుమతులను మొదటి బహుమతి సుమలత రైస్ కుక్కర్, రెండవ బహుమతి లత గ్యాస్ పొయ్యి, మూడవ బహుమతి నవ్య, అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కూడా బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పగిళ్ల సైదులు, కన్నెబోయిన నాగరాజు, బంగారు సైదులు, చెందా కవిత రెడ్డి మొగుళ్ల నాగరాజు, సింగారపు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు



వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలం ధర్మారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ చింతి రెడ్డి పద్మ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు, చిన్నారులు ముగ్గుల పోటీలో పాల్గొని ప్రతిభను కనబరిచారు.ఆడపిల్లలకు ముగ్గులు వేయడమంటే సహజంగానే ఇష్టపడతారు.వారిలో ఉత్సాహాన్ని నింపడానికే ముగ్గుల పోటీ నిర్వహించా మని సర్పంచ్ పద్మ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానకొండూర్ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కవ్వ పద్మ, కన్నాపూర్ మాజీ సర్పంచ్ తాటకొండ సదానందం, అమ్ములు, హాజరై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందించారు.ప్రథమ బహుమతి ఎలుకపల్లి నాగేశ్వరి, రెండవ బహుమతి జంగా అంజలి,తృతీయ బహుమతి హరిప్రియ పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపల్ ఎన్నికల బరిలో 'కత్తెర'?

**ఓటుకు నోటు అమ్ముకోవద్దు**

**నిజాయితీగల గెలిపించుకోవాలి**

**18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భార్గవి కత్తెర నవీన్**



వాస్తవం : దుబ్బాక

మున్సిపల్ ఎన్నికల్లో డబ్బుకు, మద్యానికి బానిసై అభివృద్ధి చేసే వారిని ఆదరించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి, వాడు అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేస్తానని 18వ వార్డు బరిలో ఉన్న అభ్యర్థి కత్తెర నవీన్ ( సీనియర్ జర్నలిస్టు ) ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం మాట్లాడుతూ... ఓటర్లు నోటుకు.. క్వార్టర్ కు బానిసై మీ అమూల్యమైన ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని, అభివృద్ధి చేసే వ్యక్తికి, నిజాయితీగల వ్యక్తికి, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ప్రజలకు మేలు చేసేందుకు పోటీలో ఉంటున్నట్లు, మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డు ప్రజలకు తాగు నీరు సమస్య, సీసీ రోడ్లు లను, మురికి కాల్వలను, వృద్ధులకు, వికలాంగులకు, బీడీ కార్మికులకు ఫించన్ సౌక ర్యం కోసం అందిచెందుకు కృషి చేస్తానని, విద్యుత్ స మస్యలతోపాటు ఇతర సమస్యలు దిశగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలు గెలిచిన 3 నెలల్లో తీరుస్తానని తెపు. ఆదరించి అభివృద్ధి చేసే 18 వ వార్డు బిడ్డాకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల కమిషన్ రి జర్వేషన్ ప్రకారం బీసీ మహిళ వచ్చిన.. జనరల్ వచ్చిన పోటీలో ఉంటున్నట్లు తెలిపారు.

# కబడ్డీ పోటీలలో విజేతగా నిలిచిన జట్టుకు నగదు బహుమతి ప్రదానం చేసిన సర్పంచులు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో జరిగిన అటువంటి అండర్-16 కబడ్డీ పోటీలు లో లో ఫైనల్ మ్యాచ్ లో బొంపల్లి, నిమ్మనపల్లి గ్రామాల జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఈ పోరులో విజయం సాధించిన అటువంటి నిమ్మనపల్లి జట్టుని సర్పంచులు అయిన వేల్పుల రమేష్,ఆకుల సువర్ణ-శ్రీనివాస్ ప్రశంసించి జట్టులకు బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి-?5000 నిమ్మనపల్లి కైవసం చేసుకుంది.రెండో బహుమతి-2500 బొంపల్లి దక్కించుకున్నారు.అనంతరం ప్రోత్సాహ బహుమతిగా ఇద్దరు సర్పంచులు,1016/- నిమ్మనపల్లి జట్టు కి అందించారు.ఈకార్యక్రమంలో బొంపల్లి సర్పంచ్ దాడి మౌనిక-సంతోష్,ఉప సర్పంచ్,గ్రామ వార్డ్ మెంబర్స్,యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బ్యాట్మెంటన్ విజేతలకు షీల్డ్ ప్రదానం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నిర్వహించిన మల్యాల బ్యాట్మెంటన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 లో మొదటి బహుమతిగా దమ్మ సాగర్ ,అజ్జు గెలుపొందారు.గొర్రె శ్రీను, రొండి శ్రీను రన్నర్స్ గా గెలుపొందడం జరిగింది, వారి ఇరు జట్లకు మూడవ బహుమతి దురిశెట్టి అనిల్ , మల్లారపు గంగ నర్సయ్య గెలుపొందారు బ్యాట్మెంటన్ బెస్ట్ ఫర్ఫార్మెన్స్ మల్లారపు గంగ నర్సయ్య ను సొంతం చేసుకున్నాడు. ఇట్టి బ్యాట్ మెయింటైన్ విజేతలకు షీల్డ్ ప్రధానం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షులు కదారి కళాధర్ రెడ్డి కన్నుమూత

## విద్య,ఉద్యమం,సేవ రంగాల్లో ఆయన చూపిన అంకితభావం ఆదర్శనీయం



వాస్తవం : రామగిరి

సెంటినరీ కాలనీకి చెందిన కదారి కళాధర్ రెడ్డి హైదరాబాదులో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు.వారి అకాల మరణం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులు,స్నేహితులు, శ్రేయోభిలాషులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సెంటినరీ కాలనీ ప్రాంతంలో రామగిరి విద్యాసంస్థలను స్థాపించి ఎంతోమందికి నాణ్యమైన విద్యను అందించి సమాజానికి విశేష సేవలు అందించారు.అలాగే తెలంగాణ ఉద్యమంలో విద్యావంతుల వేదిక చైర్మన్‌గా పనిచేస్తూ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.ప్రస్తుతం సింగరేణి సంస్థల్లో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండి నాయకత్వం వహించిన వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమని క్లబ్ సభ్యులు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ కదారి కళాధర్ రెడ్డి సేవాభావం,నిజాయితీ,సమాజంపై ఉన్న అపారమైన ప్రేమతో అందరి మన్ననలను పొందిన వ్యక్తి.విద్య,ఉద్యమం,సేవ ఇలా మూడు రంగాల్లోనూ ఆయన చూపిన అంకితభావం ఆయనను సమాజంలో ఒక ఆదర్శనీయ నాయకుడిగా నిలిపింది.ఆయన సేవలను స్మరిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కదారి కళాధర్ రెడ్డికి ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.అంత్యక్రియలు వారి స్వస్థలం సిరిసిల్ల జిల్లాలో జరగనున్నాయి అని తెలిపారు అలాగే వారి కుటుంబానికి మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని పలువురు ప్రార్థించారు.

## గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం నిర్వహించిన రంగనేని వంశస్థులు



### పూర్వం నుండి రామాచారి ఆధ్వర్యంలో నిర్వహణ..గ్రామ ప్రజలు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామం గ్రామం శ్రీ గోదాదేవి-రంగనాయక స్వామి కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో నెల రోజులుగా వ్రతం చేసి భోగి రోజున కళ్యాణం చేసి ఊరంతా సపండుగల జరుపుకొంటుంది. ఈ ఉత్సవం గత 74సంవత్సరాలుగా అర్చకులు సేనాపతి రామాచారి ఆధ్వర్యంలో రంగినేని వంశస్తులు, లింగాపూర్ గ్రామ ప్రజలు రంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. కళ్యాణం అనంతరం భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి భోజనాలు చెస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు, తదితరుల వికసంకలు పాల్గొన్నారు.

## సుందిళ్ల దేవస్థాన డైరెక్టర్‌ను సన్మానించిన పురిగిరి క్షత్రియ పెరిక సంఘం నాయకుల



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన పురిగిరి క్షత్రియ పెరిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ,ఆర్జీ -3 ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ నరేడ్ల శ్రీనివాసరావు ఇటీవల సుందిళ్లలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి డైరెక్టర్ గా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో పురిగిరి క్షత్రియ పెరిక సంఘం నాయకులు, టౌన్ అధ్యక్షులు ఉగ్గే కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది . భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని రాజకీయంగా ఎదగాలని తోటి నాయకులు ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,ఉపాధ్యక్షులు దుండె రాజేందర్,మార్త సతీష్,నాయకులు బుద్దే ఉదయ్,కొట్టె భీమయ్య, చింతం మహేందర్,బుద్దే సదానందం,దురిశెట్టి మొగిలి,సందెల కుమారస్వామి,శ్రీరాముల రవీందర్, దుమ్మటి కిరణ్ కుమార్,చింతం కిరణ్ కుమార్, ఉగ్గే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



వాస్తవం : కోనరావుపేట

ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుగల విశిష్టత ను తెలియజేయడానికి కోనరావుపేట మండలంలోని కొలనూరు, చంద్రంపేట గ్రామాల్లో బుధవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ, తక్కశిల కమిటీ, అచ్చంపేట కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గురువు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, అనుబంధ త్రైత సిద్ధాంత గ్రంథల ప్రచారం ను వాహనం ద్వారా నిర్వహించారు. భగవద్గీత జ్ఞానం ప్రకారం "క్రాంతి అంటే తిరుగుబాటు" అని, "సంక్రాంతి అంటే మనిషి లోని దుర్గుణాల పై తిరుగుబాటు" అని, సుఖ భోగ వాంఛ లను అగ్ని కి ఆహుతి చేయాలని భోగి మంటలు అనే అగ్ని లో కోరికలు, సకల కర్మలు కాల్చివేసెందుకు గుర్తు అని తెలుసుకోవాలని సూచించారు. ఉత్తరాయణం రోజు మోక్షం కలిగి విముక్తి కలుగుతుందని, కాబట్టి సంక్రాంతిని పెద్ద పండుగ అంటారని తెలియజేశారు. దక్షిణాయణం లో చివరి రోజును భోగి పండుగ అంటారు. కర్మలు అనే కట్టెలు కాలిపోవాలి అని భోగి రోజున కట్టెలు కాలుస్తారు. అలా అనేక జన్మల కర్మలను కాల్చుకుని యోగులు ఉత్తరాయణం లో మోక్షం పొందుతారు. కాబట్టి దైవ జ్ఞానం తెలుసుకుని ప్రజలందరు జ్ఞానులుగా , యోగులుగా మారి జ్ఞానాగ్ని తో కర్మలు కాల్చుకోవాలని, ఈ పండుగల అంతరార్థం ను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు.

# హుస్నాబాద్ ప్రజలకు భోగి మకర సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి పొన్నం



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలో బుధవారం భోగి పండుగ సందర్భంగా ఎల్లమ్మ చెరువు కట్ట పై కైట్ ఫెస్టివల్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి గాలి పటాలు ఎగురవేశారు. హుస్నాబాద్ ప్రజలకు భోగి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పున్నం ప్రభాకర్ మాట్లాడుతూ మంగళవారం హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ జరిగిందని 40 దేశాలు పాల్గొన్నాయని వందల మంది కైట్ ప్లేయర్స్ వచ్చారు అని తెలిపారు. 1200 స్వీట్లు,పిండి వంటల స్టాల్ ఏర్పాటు చేశారని అన్నారు. వచ్చే ఏడాది లోపు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు టూరిజం స్పాట్ గా మార్చుకుంటాం అన్నారు. వచ్చే సంక్రాంతి కి ఇక్కడ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ఏర్పాటు చేసుకుందాం అని తెలియజేశారు. మహా సముద్రం గండి,సర్దార్ పాపన్న గుట్టలు,భైరవ స్వామి గుడి,అర్బన్ పార్క్, రాయికల్ వాటర్ ఫాల్స్,ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ ఆలయం, పొట్లపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయం , కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం,గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్ట్ తో హుస్నాబాద్ టూరిజం,ఉపాధి, విద్య,అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రంగు రంగుల ముగ్గులు గొబ్బెమ్మల తో కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# క్రీడలతో మానసికోల్లాసం

### కోనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి



వాస్తవం : కోనరావుపేట

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో బుధవారం క్రికెట్ పోటీలను నిర్వహించారు. మల్కపేట సర్పంచ్, కోనరావుపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బోయినీ దేవరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా పోటీలకు కోనరావుపేట ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.... యువత గంజాయి, డ్రగ్స్ వంటి ప్రాణాంతక వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మద్యం, ఇతర చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, చక్కగా చదువుకొని ఉద్యోగాల్లో స్థిరపడాలని యువకులకు సూచించారు. క్రీడలు ఆడటం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. బోయినీ దేవరాజు మాట్లాడుతూ ....యువతను చెడు వ్యసనాలకు దూరం చేసి, వారిని శారీరకంగా, మానసిక దృఢంగా ఉంచేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# ప్రభుత్వ బియ్యం ప్రజలకు భారం

**రేషన్ బియ్యానికి పక్కూరుకి వెళ్లడం కష్టమవుతోంది సారు**
**ఈ.. పల్లెకు రోడ్డు, పాఠశాలకు కాంపౌండ్,**
**నాలీలు, కల్వర్టు లేని వైనం**
**అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ఉత్త కథే**
**( శంకర్ పల్లి గ్రామంపై స్పెషల్ రిపోర్ట్)**
**వాస్తవం : మందమర్రి**
**(మోకనపల్లి బద్రి )**



మంచిర్యాల జిల్లా మందమర్రి మండలానికి కూతవేటు.. దూరంలో ఉన్న కుగ్రామం శంకర్పల్లి,ఈ గ్రామాన్ని, గత 8 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించింది. కేవలం గ్రామ పంచాయతీగా..గుర్తింపే తప్ప.గ్రామ ప్రజల కనీస అవసరాలు గ్రామానికి రోడ్డు, గ్రామ కాలనీల మురికి కాలువలు,కల్వర్టు,ఈ పల్లె ప్రజల పిల్లలు చదువుకునే పాఠశాల చుట్టూ..ప్రహరీ గోడ నిర్మించక అనేకమైన విష సర్పాలు నిత్యం తారస పడుతున్నాయి, కనీసం ఒక గ్రామపంచాయతీలో.. నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం ఈ గ్రామంలో అందించక, పక్క గ్రామానికి వెళ్లి నెత్తి మీద ఐదు కిలోమీటర్లు మెుల్లెలు మోస్తూ.. నరకయాతన అనుభవిస్తున్నారు ఇక్కడ ప్రజలు. ఈ గ్రామ ఓట్లతో గెలిచిన నాయకులు వాగ్దానాలు ఇవ్వడం, వాటిని మరవడం ,ఇది పరిపాటుగా గత కొన్ని ఏళ్లుగా నడుస్తుంది కానీ.. మచ్చుకైనా. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన సందర్భాలే లేవంటున్నారు ఈ గ్రామ ప్రజలు ,భారతదేశంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న చిన్న- చిన్న పల్లెలు అభివృద్ధి చెందుతున్న తరుణంలో..ఈ శంకర్ పల్లెను ప్రభుత్వ అధికారులు కానీ.. గ్రామ ప్రజల ఓట్లతో ఎన్నికైన నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు,కేవలం ఓట్లు వస్తున్నాయి అంటే. .ఎన్నికల ప్రచార సమయంలో..ఈ గ్రామానికి బడా లీడర్లు వస్తారు తప్ప,గెలిచిన తర్వాత ఈ గ్రామాన్ని పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.మేము కేవలం ఓట్లు వేయడానికే మనుషులుగా కనబడతామా..ఈ నాయకులకంటూ..ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.ఇప్పటికైనా..గ్రామ సర్పంచ్ అదే విధంగా..మండలాభివృద్ధి అధికారులు,నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీ కృషితో ఇలా వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి కృషి చేసినట్లయితే..ఈ పల్లె ప్రజలు ఆ నాయకుల్ని 10 కాలాలు పాటు గుండెల్లో పెట్టుకుంటారంటున్నారు. భారతదేశానికి పల్లెలే పట్టు కొమ్మలు,పల్లెలు అభివృద్ధి చెందితేనే నిజమైన దేశాభివృద్ధి సంభవిస్తుందని,మేధావులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# ముగ్గులు సంప్రదాయానికి ప్రతీక

**సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్**



**వాస్తవం : అడ్డగూడూరు**

ముగ్గులు మన సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక అని అడ్డగూడూరు గ్రామ సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్ అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భోగి సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఉండాలని కోరారు. కొమ్మగాని నర్మద, ఆసర్ల స్వప్న, మందుల రేణుక ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందగా వారికి నగదు బహుమతి తో పాటు షీల్డ్ బహుకరించారు. 90 సంవత్సరాల వృద్ధురాలు దాసరి రామక్క ప్రత్యేక కన్సోలేషన్ బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వరిగడ్డి లోకేష్,రిటైర్డ్ ఉపాధ్యాయులు బైరెడ్డి రాం రెడ్డి, వడకాల రాంరెడ్డి, వార్డు సభ్యులు సులోచన, జ్యోతి, గజ్జెల్లి లక్ష్మీ రవి, సమీర్, సందీప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గూడెపు పాండు, సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గూడెపు నాగరాజు, బిజెపి నాయకులు నర్సిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బాబు మహాజన్, గూడపు పరమేష్, బిఆర్ఎస్ వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, అరవింద్, అవినాష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్. ఎం. సి.అధికారికి శ్రీ అయ్యప్ప దేవాలయం కమిటీ ఘన సన్మానం

**ఫెర్టిలైజర్ సిటీ : వాస్తవం**



ఫర్టిలైజర్ సిటీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, శివాలయం,శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం దీక్ష ప్రారంభం నుండి విరమణ వరకు స్వామివారి ఆలయ పరిసర ప్రాంతాలు, స్వాములకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాలయంకు స్వాములకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు కలగకుండా తమ వంతు సహాయ సహకారాలు అందించినటువంటి రామగుండం నగరపాలక సంస్థ అధికారి ఆడపు శ్రీనివాస్ సునంద దంపతులను శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో స్వామివారి భక్తుల ఆధ్వర్యంలో వారిని సన్మానించి ఆశీర్వచనాలు అందజేయడం జరిగింది. ఈ ఆశీర్వాద సన్మాన కార్యక్రమంలో ఆలయం అధ్యక్షులు బయ్యాపు ప్రభంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆడెపు రాజేశం పొన్నం రాజయ్య గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు అశోక్ శర్మ పాల్గొని వారికి దివ్య ఆశీర్వచనాలు అందజేయడం జరిగింది.

# ఘనంగా ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు




**వాస్తవం : మాడుగుల**

రాష్ట్ర మిషన్ భగీరథ వాయిస్ ఛైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా ఇర్విన్ గ్రామపంచాయతీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ముగ్గుల పోటీ కార్యక్రమానంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి అనంతరం మహిళలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జార్జి రెడ్డి వార్డు సభ్యులు కదారి అల్లాజి రాజమోని శివ శ్రీను మాజీ వార్డు సభ్యులు కొప్పుల శివరాజ్ పగడాల శ్రీశైలం ఈసం తుప్పలయ్య. టిఆర్ఎస్ బద్ది నర్సింహా నాయకులు జెల్లా శేఖర్ సురిగి శివ గోరటి కిరణ్ పగడాల వెంకటేష్ లక్ష్మణ్ రాము మహిళలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మకర సంక్రాంతి ప్రతి ఇంటా సకల సుఖ సంతోషాలు కలగాలి

**ప్రతి ఇల్లు రంగుల హరివిల్లై విరాజిల్లాలి**
**మాజీ మంత్రి, డీఎస్ రెడ్యా నాయక్**
**వాస్తవం : మరిపెడ**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలు మహిళా లోకానికి సందడి కలిగించాయి.ఆకర్షణీయమైన హరివిల్లు తో సుందరమైన ముగ్గులు వేసి అలరించారు. ఈ వేడుకలకు డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, మాజీ జిల్లా గ్రంథలయం ఛైర్మన్ గుడిపూడి నవీన్ రావు లు పార్టీ శ్రేణులతో కలిసి హాజరై వేడుకల ను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం రెడ్యా నాయక్ మాట్లాడుతూ ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభంఅయ్యే మకర సంక్రమణం లో సూర్యభగవానుడి లా ప్రతి ఇల్లు సహస్ర కిరణాల వలే ప్రగతి పదంలో నడవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఉగ్గంపల్లి సర్పంచ్ ఆయుబ్ పాషా, వెంకన్న,మాచర్ల భద్రయ్య, పరశురాములు, రేఖ వెంకటేశ్వర్లు, సయ్యద్ లతీఫ్, మాక్సుద్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు దిగజార్ల శ్రీనివాస్, గోల్కొండ వెంకన్న, బాలాజీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

## ఘనంగా భోగి పండుగ వేడుకలు



వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్

గాజులరామారంలో భోగి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.భోగి వేడుకలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి.చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయాన్నే లేచి భోగి మంటలు వేసుకున్నారు.భోగి మంటలో పాత వస్తువులను కాల్చి కొత్త జీవితానికి స్వాగతం పలుకుతున్నారు.ప్రజలు ఒకరికి ఒకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మూడు రోజులపాటు సాగే వేడుకలలో తొలిరోజు భోగి పండుగను జరుపుకుంటారు.సూర్యుడు ధనుష్ రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే ముందు రోజు భోగి పండుగను జరుపుకుంటారు.ఉదయాన్నే లేచి ఇల్లును శుభ్రం చేసి, పాత వస్తువులను దుస్తులను మంటల్లో కాల్చడం ఆనవాయితీ.ఇలా చేస్తే దరిద్రం తొలగి ఐశ్వర్యాన్ని తెచ్చిపెడుతుందని నమ్మకం.ఉదయం నుంచి ఆలయాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి.

## బోర్ పంపునకు మరమ్మతులు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

ఈగత రెండు రోజులుగా బోర్ పంపు పూర్తిగా పాడవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు అని విషయాన్ని 12 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి మహేష్ తెలుసుకొని వెంటనే మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి విషయం చూపడంతో వెంటనే స్పందించి చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ చెన్నూర్ పట్టణ అధ్యక్షులు చిన్న సూర్యనారాయణతో మాట్లాడి వెంటనే కొత్త బోర్ పంపు సెట్ నీ కాలనీప్రజలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతర్ల నాగరాజు.బెల్లంకొండ జనార్ధన్. ఎస్.కె అతిఫ్.కర్రు రాజు.మాసానిశ్రీనివాస్.కర్రు సంతోష్ కాలనీ ఆడపడుచులు పాల్గొని మంత్రివర్యులుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

### పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో

## జనసేన పార్టీ



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

తెలంగాణలో జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా,మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని జనసేన పార్టీ అధిష్టానం ప్రకటించడంతో,పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు రాసురి హరిక్రిష్ణ తెలిపారు.జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడం,పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భావజాలాన్ని ఆయన ఆశయాలను,సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు.ఈ మేరకు జనసేన అభ్యర్థులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు రాసురి హరిక్రిష్ణ, మెరుగు నరేష్,కనుకుంట్ల శివ,పెరక నీరాజ్,సిర్రా సాయి,ఈర్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమృత లాల్ శుక్ల

# ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### సిరిసిల్లలో అమృత లాల్ మన వర్ధంతి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్

వాస్తవం : సిరిసిల్ల



స్వాతంత్ర సమరయోధులు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సిరిసిల్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్అమృత లాల్ శుక్ల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు చేయాలని సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మూషం రమేష్ పిలుపునిచ్చారు. ఆతృత లాల్ శుక్ల 35 వ వర్ధంతి సందర్భంగా బుధవారం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్ల వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అమృత లాల్ శుక్ల తనయుడు శాంతి ప్రకాష్ శుక్ల , మనుమడు స్వాదిక్ కుమార్ శుక్ల లు హాజరై శుక్లా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ గారు మాట్లడుతూ.... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నైజాం నిరంకుశ పాలనకు ఎదురెద్ది పోరాడిన గొప్ప నాయకుడు కామ్రేడ్ అమృత లాల్ శుక్లా ని కొనియాడారు. సిరిసిల్ల ప్రాంత ఎమ్మెల్యేగా పీడిత వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనియన్నారు.కామ్రేడ్ అమృత లాల్ శుక్ల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు గురజాల శ్రీధర్ , పార్టీ నాయకులు రాపెల్లి రమేష్,రామంచ అశోక్ , నక్క దేవదాస్,సిరిమల్ల సత్యం,ఎలిగేటిరాజశేఖర్,ఈసం పెల్లి రాజెల్లయ్య,దాసరి రూప,ఎలిగేటి శ్రీనివాస్,కోల శ్రీనివాస్,జిందం కమలాకర్,బెజుగం సురేష్,బాస శ్రీధర్, బింగి సంపత్,గడ్డం రాజశేఖర్,పత్తిపాక శ్రీనివాస్ ,సందుపట్ల పోచమల్లు,గోవర్ధన్,సాయి,పాల్గొన్నారు.

# భోగి మంటల సాంప్రదాయాల హరివిల్లు

### భోగి మంటలు వెలిగించిన

### అనిల్ కుమార్ యాదవ్

వాస్తవం : శేరిలింగంపల్లి



సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ పుడమి తల్లి పసిడి పంటలు అందించంగా.. ప్రకృతమ్మ సింగారించుకుని పండుగ పర్వదినానికి స్వాగతం పలుకుతూ మసీద్ బండ గ్రామ యువకుల ఆధ్వర్యంలో భోగి మంట కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని భోగి జ్యోతిని వెలిగించారు. మహేష్ బొంగురు, మహేందర్ కోడిచర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యమానికి గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బొమ్మల కొలువులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక, సకల సౌఖ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన బల్దియా కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్,ఆజాం,గోపాల్, కళ్యాణ్,శ్రీశైలం,ప్రశాంత్,ఇమ్రాన్,ఆకాష్,బ్రహ్మం యువజన, విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో మృతుల కుటుంబాలను పరామర్శించిన కోరుకంటి

వాస్తవం : రామగుండం రూరల్





పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ 29వ డివిజన్ లింగాపూర్ లో గత కొద్దిరోజులుగా క్రితం చనిపోయిన కుటుంబాలను పరామర్శించిన బి.ఆర్.ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ లింగాపూర్ లో ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడిన కీర్తిశేషులు కందుల తిరుపతి– స్రవంతి దంపతుల కుటుంబాన్ని, అలాగే ఆత్మహత్యకు పాల్పడిన కీర్తిశేషులు ఆడెపు శ్రీకాంత్ కుటుంబాన్ని, యాక్సిడెంట్లో మరణించిన సిరిపురం అఖిల్ కుటుంబాన్ని, కీర్తిశేషులు నగనూరి లక్ష్మి కుటుంబాన్ని, బిజెపి నాయకులు కందుల పోచం– సంధ్యారాణి కుటుంబాన్ని,జాపతి ప్రభాకర్, శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మాజీ ఎం ఎల్ ఎ కోరుకంటి చందర్ ధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణదాసు మారుతి, పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు ఆర్షనపల్లి శ్రీనివాస్,నిమ్మరాజుల సాగర్,సీనియర్ నాయకులు,కందుల సత్తయ్య,ఆర్షణపల్లి రాజు,నిమ్మరాజుల రవి,ఆర్షన పెల్లి శ్రీకాంత్,జాపతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పాల్వంచ : వాస్తవం

హాయ్ రా..ఎలా ఉన్నావ్..ఏం చేస్తున్నావ్..నిన్ను చూసి చాలా కాలమైంది రా.చాలా మారిపోయావు ఎంతమంది పిల్లలు వారేం చేస్తున్నారు నాడు తరగతిలో వీడు అలా చేశాడు వీడు ఇలా చేశాడు అంటూ ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరు నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు గత స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకొని ఆనందంగా గడిపారు.పాల్వంచ మండలంలోని పెద్దమ్మ గుడి శ్రీ సాయి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర్ జెడ్పి హైస్కూల్లో 2006 -07 సంవత్సరంలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఎనుముల వెంకటేశ్వర్లు, పల్లంటి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు 18 ఏళ్ల తర్వాత ఒకే చోటు చేరారు. అందరూ ఒకే చోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని తమ కష్టసుఖాలను పంచుకున్నారు



ముందుగా తమకు విద్య నేర్పిన గురువులకు అభినందనలు తెలియజేశారు, మిత్రులు అందరూ కలుసుకొని ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు, తమ స్నేహితులతో కలిసి మాట్లాడుకుంటూ భోజనాలు చేశారు,అనంతరం ఆప్యాయంగా పలకరించుకొని తమ మధ్య లేని (కాలం చేసిన) కొంతమంది స్నేహితులను ఉపాధ్యాయులను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు, తరువాత అందరూ గ్రూప్ ఫోటోలు సెల్ఫీ ఫోటోలు దిగి ఆనందించారు..

## శ్రీ భీమేశ్వరస్వామిని దర్శించిన సీరియల్ నటుడు హనుమండ్ల ప్రణయ్




వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని బుధవారం ప్రముఖ సీరియల్ నటుడు హనుమండ్ల ప్రణయ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా హనుమండ్ల ప్రణయ్ మాట్లాడుతూ..సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే ముందు శ్రీ భీమేశ్వర స్వామి దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.తాను ఇప్పటివరకు 16 కు పైగా సీరియళ్లలో నటించినట్లు పేర్కొంటూ భీమేశ్వర స్వామి ఆశీస్సులతో మరింత మంచి అవకాశాలు రావాలని కోరుకున్నట్లు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం
# వృత్తి దారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వాస్తవం : జైపూర్

హైదరాబాద్ సోమాజిగూడలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ కేంద్రమంత్రి స్వర్గీయులు గడ్డం వెంకటస్వామి కుమారుడు తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మరియు గనుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో వారి నివాసంలో మంత్రి గారిని ఘనంగా సన్మానించి అనంతరం ఆయన చేతుల మీదుగా 2026 నూతన క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం



వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్ కోటపల్లి మండల అధ్యక్షులు మద్దూరి గట్టన్నా యాదవ్ గౌరవ అధ్యక్షులు కొండన్న యాదవ్ ఎంకే రాజేష్ మ్యూజిక్ డైరెక్టర్ రమేష్ నరేష్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.




# మాటలతో కోటలు కట్టిందెవరు..?

**2018లో కేంద్రం మెడలు వంచైనా ఎన్నికలు నిర్వహిస్తామన్నది మీ పార్టీ కాదా**

**కమిషన్ల కక్కుర్తితో కెసిఆర్ పార్కు, మార్కెట్ యార్డ్ మధ్యలో ఆపిందెవరు మీ పార్టీ కాదా**

వాస్తవం : మందమర్రి



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో13 -1 -2026 మంగళవారం పత్రికా సమావేశంలో.. బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె.రవీందర్, కార్మిక,గనుల శాఖ మంత్రివర్యులు, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పై చేసిన అసత్య ప్రచారాలను మందమర్రి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ సోతుకు సుదర్శన్,డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరు లక్ష్మణ్,సీనియర్ నాయకులు పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా .. మందమర్రి కి మున్సిపల్ ఎన్నికలు ఎట్టి పరిస్థితుల్లో నిర్వహిస్తామని, సింగరేణి మైదానం సాక్షిగా.. 2018 సంవత్సరం ఎన్నికల ప్రచారానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వేలాదిమంది పట్టణ ప్రజల సమక్షంలో ప్రగల్బాలు పలికింది యాది మరిచారా..? కేవలం మాటలతో కోటలు కట్టిందెవరో..సభ్య సమాజానికి తెలవదా.?పట్టణంలో కోట్ల రూపాయలతో ప్రారంభించిన కెసిఆర్ పార్క్, మార్కెట్ యార్డు ఎవరికి ఉపయోగపడింది,కేవలం బి ఆర్ ఎస్ నాయకుల కమిషన్ల కక్కుర్తి తో..వారి జేబులు నింపుకోవడానికే... నిర్మాణాలను పరిమితం చేసి, కోట్ల రూపాయలను కొల్లగొట్టి, ప్రజలకు పనికొచ్చే నిర్మాణాలను మధ్యలోనే నిలిపింది. మీ పార్టీ నాయకులు కాదా..?వాస్తవాలకు వెళ్తే చెన్నూరు నియోజకవర్గం లో మంత్రివర్యులు వివేక్ వచ్చినంక ఎంతో అభివృద్ధి,తారాసపడుతుంది.నేటి ప్రజా పాలనలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉండడాన్ని జీర్ణించుకోలేక మతితప్పి మాట్లాడుతున్నారన్నారు.ఈరోజు చూసుకున్నట్లయితే.. కేకే 3 లో గల స్మశాన వాటికకు ఈరోజు బడ్జెట్ కూడా కేటాయించారు.అదితెలియదా..?యువతకు ఉపాధి కల్పించడం కోసం..ఏ టి సి సెంటర్ ని ప్రారంభించింది తెలియదా..ఎన్నో ఏళ్ల నుండి మందమర్రి కి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఏండ్ల కాలం నుండి ఇబ్బంది పడటం స్వయంగా చూసిన మంత్రి, షటిల్ బస్సుని ప్రారంభించింది మీకు కనబడలేదా. శ్రీపతి నగర్ రోడ్డు విపరీత గుంతలతో అంబులెన్స్ రాని పరిస్థితి ఉండే, అటువంటి రోడ్డును ఇటీవల 75 లక్షలతో నిర్మాణం చేపట్టింది మీ కనులకు కనబడట్లేదా..ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటే ..ఓర్వలేక మతిస్థిమితం కోల్పోయి ఇలా మాట్లాడుతుంటే..ప్రజలు ఎవరు ఊరుకోరని, ప్రజలు వాస్తవాలు అన్ని గమనిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వల్ల ఎన్నో కోల్పోయిన ప్రజలు , ప్రస్తుతం పేద ,మధ్యతరగతికి చెందిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం,మహిళలకు ఫ్రీ బస్సు,200 యూనిట్ల కరెంట్, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లులు,డబుల్ బెడ్ రూములు, ఆరోగ్యశ్రీ, రైతు రుణ మాఫీ,రైతు భరోసా ఇలా ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని, ఇలాంటి అభివృద్ధితో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, ఇప్పటికైనా.. బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకుని, నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, లేదా ..భవిష్యత్తులో ప్రజలు మళ్ళీ మీ పార్టీని తిప్పి కొడతారని హెచ్చరించారు. ఈ పత్రికా .. సమావేశంలో.. పట్టణ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్ ,గుడ్ల రమేష్ ,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, మంద తిరుమల్, ఎండి సుకూర్ ఎర్ర రాజు,సట్ల సంతోష్,బండి శంకర్ గౌడ్ ,ఎండి పాషా, ముత్తయ్య, అందుగుల లక్ష్మణ్, దుర్గం ప్రభాకర్, మాంతు రవి ,తుంగపిండి విజయ్ ,కలీల్,రాజేష్, సంపత్,,యువ నాయకులు నీరటి వెంకటేష్,రాయబారపు కిరణ్, వడ్లూరి సునీల్ కుమార్, ముదారపు శేఖర్, జావిద్ ఖాన్, మద్దెల విజయ్, పారుపల్లి శివరామకృష్ణ, సతీష్ ,శశిధర్, పానుగంటి లక్ష్మణ్ ,ఎండి షరీఫ్ ,పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

**వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవం**

**జైపూర్ : వాస్తవం**

జైపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం చివరి రోజున గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ కళ్యాణ వేడుకలు ఈ ఏడాది కూడా కన్నుల పండుగగా నిలిచాయి.ఆలయ నిర్మాత బల్మూరి అరవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం ప్రత్యేక అభిషేకాలు,అలంకార సేవలతో ప్రారంభమైన కార్యక్రమాలు అనంతరం గోదాదేవి -- రంగనాథుల కళ్యాణంతో అత్యంత వైభవంగా కొనసాగాయి.ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ నేతృత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ తంతు నిర్వహించగా, ఆలయ ప్రాంగణమంతా భక్తి పారవశ్యంతో మార్మోగింది. స్వామి అమ్మవార్లను పుష్పాలంకరణలతో విశేషంగా అలంకరించడంతో భక్తులు దర్శనం చేసుకుని పులకించిపోయారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా,వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై గోదాదేవి అమ్మవారి ఆశీస్సులు పొందారు.





**ఘనంగా కంట్ల మహేశ్వర స్వామికి**

# బోనాల సమర్పణ



**వాస్తవం : మోత్కూర్**

మోత్కూరు పట్టణ కేంద్రం లోని గౌడ కులస్తుల దేవుడు మహేశ్వర స్వామికి ప్రతి సంవత్సరం భోగి రోజు ఉదయం 11 గంటలకు గ్రామంలోని కంట్ల మహేశ్వర దేవునికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకెళ్లి సమర్పించారు.ఈ సందర్భంగా దేవాలయం చుట్టూ బోనాలతో గ్రామస్తులు ప్రదక్షిణలు చేస్తూ శివ నామ స్మరణతో భజనలతో ఆలయ ప్రాంగణం ఆనందోత్సాహాల నడుమ యువకులు, మహిళలు, వృద్ధులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో.... కుల పెద్ద గౌడు బీసు వెంకటయ్య. సారకొల్ల గౌడ్ బుర్ర ఉప్పలయ్య.లు ఆ కంట్ల మహేశ్వర స్వామికి మొదటి బోనం సమర్పించారు అనంతరం గౌడ కులస్తుల బోనాలు సమర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం డైరెక్టర్ రాజయ్య గౌడ్. కారు పోతుల వెంకన్న. బోడిగె శ్రీహరి.మొరిగాల వెంకన్న.మొరిగాల సురేష్.మొరిగాల శీను.కోలా శ్రీను బీసు మధు. సుదగాని వెంకన్న. బుర్ర ఉపేందర్. వీరమల్ల శ్రీనివాస్. లింగాల శ్రీను. బుర్ర రాము. బుర్ర శేఖర్. బంధారపు యాకు. సుదగానికి పరుశరాములు. బుసిగంపల సోమయ్య.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

**డైరెక్టర్ పి అండ్ పి**

**వాస్తవం : రామగిరి**

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.వారు బుధవారం సింగరేణి రామగుండం-3 ఏరియా,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. జి.యం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు స్వాగతం పలికారు.అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్‌తో పాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక,రవాణా,ఆర్.జి కోల్ మైన్ మొదలగు అంశాలపై చర్చించారు.తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుతో పాటు సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి 3వ ప్యానల్ సాల్వేజింగ్ పనుల పురోగతి,4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి,బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని,అందుకు కావలసిన చర్యలను ,ప్రణాళికను రూపొందించుకోవాలని,యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించినందుకు అందుబాటులో ఉండేలా చూడాలని,పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని,ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా రెండు నెలల సమయం మాత్రమే ఉందని,సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు, ప్రణాళికలను రూపొందించుకోవాలని,అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సాల్వేజింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.నూతనంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలను స్వీకరించిన ఎస్.మధుసూదన్ ను సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఎస్వోటు జి.యం యం.రామ్మోహన్, విభాగాధిపతులు రాజా రెడ్డి, బి.టి.మురళి కృష్ణ,బి.వి.సత్య నారాయణ,ఐలయ్య, షబ్బీరుద్దీన్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న స్వామికి అభిషేకం



**వాస్తవం : మోత్కూర్**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జటంగిబావిలో శ్రీ మల్లన్న,కేతమ్మ,మేడలమ్మలకు భోగి పండుగను పురస్కరించుకుని పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.భక్తులు,గ్రామస్థులు ప్రత్యేక పూజలు జరిపారు.స్వామి అమ్మ వార్ల కు నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను, పాడి పంటలను చల్లంగా చూడాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల జటంగి మల్లయ్య, సారి గొల్ల వీరబోయిన గట్టయ్య, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో రోడ్డు భద్రత పై అవగాహన

**ఫాజుల్ నగర్ బస్టాండ్‌లో**

**రోడ్డు భద్రత పై డ్రైవర్లకు అవగాహన**

**రోడ్డు భద్రత పాటించే వారికి గులాబీ పువ్వులు ఇస్తు వారిని అభినందించిన వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం**

**వాస్తవం : వేములవాడ**


రోడ్డు భద్రత పై వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం వినూత్న రీతిలో ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని పాజుల్ నగర్ బస్టాండ్ లో బుధవారం డ్రైవర్ లకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. భద్రత పాటించే వారికి గులాబీ పువ్వు ఇస్తు ప్రోత్సహించారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ...జాతీయ రోడ్డు భద్రత కార్యక్రమంలో అరైవే..అలైవే అనే థీమ్‌తో రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన పెంపొందించ చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుందని తెలిపారు.వాహనదారులు ముఖ్యం గా అతివేగంగా వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి వాహనం నడపడంతో మీకు,ఎదుటి వారికి ప్రమాదమని,మోటార్ సైకిల్ లు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించకపోవటం, కార్ లు నడిపే వారు సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ట్రాఫిక్ నియమాలు విధిగా అందరు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలనవర్గం, ప్రముఖులు, యువకులు, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**కబడ్డీ పోటీలలో విజేతజట్టుకు నగదు బహుమతి**

# ప్రదానం చేసిన సర్పంచులు

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**



పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో జరిగిన అటు వంటి అండర్-16 కబడ్డీ పోటీలులోల ఫైనల్ మ్యాచ్‌లో బొంపల్లి,నిమ్మనపల్లి గ్రామాల జట్లు హోరా హోరీగా తలపడ్డాయి.ఈ పోరులో విజయం సాధించిన అటువంటి నిమ్మన పల్లి జట్టుని సర్పంచులు అయిన వేల్పుల రమేష్,ఆకుల శ్రీనివాస్ ప్రశంసించి జట్టులకు బహుమతులు అందజేశా రు.మొదటి బహుమతి-?5000 నిమ్మనపల్లి కైవసం చేసు కుంది రెండో బహుమతి-2500 బొంపల్లి దక్కించుకున్నారు. అనంతరం ప్రోత్సాహ బహుమతిగా ఇద్దరు సర్పంచు లు, 1016/- నిమ్మనపల్లి జట్టు కి అందించారు.ఈ కార్యక్రమం లో బొంపల్లి సర్పంచ్ దాడి సంతోష్,ఉప సర్పంచ్,గ్రామ వార్డ్ మెంబర్స్,యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏది జర్నలిజం? ఏది అక్రమ అరెస్ట్?

**ఎన్టీవీ విలేకర్ల అరెస్ట్‌లో ఏది నిజం?**

**ఆ కథనం ప్రసారంలో కుట్ర ఉందా?**

**కార్పోరేట్ మీడియాలకు మోకరిల్లుతున్న నేతలు**

**పార్టీ మీడియాలకు చీమకుడితే గగ్గోలు పెడుతున్న వైనం**

**చిన్న పాత్రికేయులు, మీడియాలపై దాడులు**

**మీడియా స్వేచ్ఛకిందకి రాదా?**

**జర్నలిజాన్ని ఆగం చేసింది వారే..**

మనం చూసింది, విన్నది సమంజసమయితే అది వార్తే. ఈ పద్దతి ఒకప్పటి జర్నలిజం. నేరుగా చూసినా.. చూడకున్నా.. విన్నా.. వినకున్నా అది ఇప్పుడు సంచలన వార్త. ఇదే నేటి జర్నలిజం. ఒక ఇద్దరు అత్యున్నత స్థాయి నేతలు ఏకాంతంగా చర్చించుకుంటే వారిద్దరు చర్చించుకున్న అంశాలు 5 నిమిషాల్లో ఇదిగో వారిద్దరు ఇలా మాట్లాడుకున్నారు అంటూ ఒక కథనం మీడియాల్లో దర్శనమిస్తుంది. అది నిజమా కాదా? అనవసరం. నిజమని నమ్మేవాళ్ళు ఉంటారు. అబద్ధమని తిట్టేవారుంటారు. ఏకాంతంగా మాట్లాడుకున్న నేతలు బయటకొచ్చి అది అబద్ధమనో నిజమనో ఎలాగు చెప్పరు. ఎవరు నమ్మినా.. నమ్మకున్నా.. కావాల్సింది వారికి సంచలనం. ఎంత సంచలనం అయితే అంత ప్రాధాన్యత కల జర్నలిస్టులుగా సమాజంలో చెలామణి కావచ్చు. మంచి చెడు సంగతి తర్వాత. జనాల్లో నానుతున్న జర్నలిస్టులకు పార్టీల మద్దతు పుష్కలంగా దక్కుతోంది. ఇంకేముంది ఒక్కసారి రాజకీయ పార్టీల్లో ప్రముఖ నేతల మద్దతు దక్కితే అన్నిరకాల సాయాలు అందుతాయి. నేతల ఇంటర్వ్యూలు, కలిసి భోజనాలు చేయడం..జరిగేది.. జరగబోయేది.. చివరికి తీర్పులు కూడా తమ వార్తల ద్వారా ఇచ్చే యవచ్చు. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లు.. తమ ఉమ్మడి శత్రువును దెబ్బతీయడానికి ఇదే కోవలో ఉన్నవారంతా ఒక్కటవుతారు. ఇదంతా నేటి పాత్రికేయ పోకడ గురించి చెబుతున్న పచ్చి నిజాలు.తాజాగా మహిళా ఐఎఎస్ అధికారిపై తప్పుడు కథనం ప్రసారం చేశారంటూ ఎన్టీవీకి చెందిన ముగ్గురు విలేకర్లను ప్రభుత్వం అరెస్ట్ చేయడంతో మరోసారి జర్నలిజం విలువలు...కట్టుబాట్లు..పతనం అనే అంశాలపై చర్చ నడుస్తోంది. ఎన్టీవీ విలేకర్ల అరెస్ట్‌లు అక్రమం అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ అగ్రనేతలు, కొందరు జర్నలిస్టు సంఘాల నేతలు ఖండనలు ఇస్తున్నారు.ఇది జర్నలిజంపై జరిగిన దాడిగా అభివర్ణిస్తున్నాయి.అసలు ఎవరు జర్నలిస్టు? ఏది మీడియా? అనే ప్రశ్నకు సమాధానం సదరు పెద్దమనుషులు చెబితే బాగుంటుంది. వాస్తవానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం పాత్రికేయులకు సమాజంలో గౌరవం లేకుండా పోయింది.దీనికి కారణం పాత్రికేయుల స్వయం కృతాపరాధం కొద్దిగా ఉంటే ప్రభుత్వమే ఒక ప్రణాళిక ప్రకారం, వ్యూహాత్మకంగా జర్నలిజాన్ని చావు దెబ్బతీసింది. అక్రెడేషన్ ఉంటేనే జర్నలిస్టు అని..ఈ ఈ మీడియాల్లో పనిచేస్తేనే పాత్రికేయులు మిగతా వారంతా నకిలీ పాత్రికేయులనే వాదాన్ని బలంగా తెరమీదకి తీసుకొచ్చింది. ఈ వాదానికి పాత్రికేయ యూనియన్ పెద్దలు, పదవులు పొందిన పేరు పెద్ద జర్నలిస్టులు మద్దతు ఇవ్వడంతో జర్నలిజం పతనం మొదలయింది. పెద్ద మీడియాల గొంతులన్నీ ప్రభుత్వ లేక ప్రతిపక్షాల సేవలో తరించిపోతున్నాయి. కార్పోరేట్ మీడియాలన్నీ దాదాపు పార్టీల మీడియాలుగానే మిగిలిపోయాయి. ప్రతిపక్ష పార్టీల మీడియాలు ఎలాగూ ప్రభుతాన్ని విమర్శిస్తూనే ఉంటాయి. వాటి రాతలకు విశ్వసనీయత లేకుండా పోయింది. ఇక ప్రభుత్వ అనుకూల పత్రికలు,ఛానెళ్లు ప్రభుత్వానికి కరపత్రాలు, మౌత్ పీస్‌లుగా మారిపోయాయి. ఇలాంటి మీడియాలకు కూడా ప్రజల్లో ఎలాంటి విశ్వసనీయత లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో స్వతంత్రంగా ఏర్పాటు చేసుకున్న కొన్ని మీడియాసంస్థలు, డిజిటల్ మీడియాలకు ప్రజల్లో ఆదరణ లభించింది. అయితే స్వతంత్రంగా ఉన్న ఇలాంటి మీడియాలపై కొన్ని పార్టీలు కన్నేసి తమ స్వలాభం కోసం ఇలాంటి మీడియాలకు తమ మద్దతు ప్రకటించాయి. వివిధ మార్గాలు, పద్ధతుల ద్వారా ఆర్థిక సాయాలు అందిస్తున్నాయి. దీంతో స్వతంత్రంగా ఉన్న మీడియాలు ఒక్కసారిగా తమకు సాయమందించిన పార్టీలు, లేదా నేతలకు తాము కూడా సహకారాన్ని అందిస్తున్నాయి. వారు ఆడించినట్లు ఆడుతున్నాయి. దీంతో ఇట్లాంటి మీడియాలపై ప్రభుత్వాలు కన్నేసి లొంగదీసుకునే ప్రయత్నాలను చేస్తున్నాయి. కొందరు పాత్రికేయులను కేసులతో జైళ్ళపాలు చేసిన సంగతి కూడా విదితమే. ఎప్పుడయితే ప్రభుత్వం తమని వేధించిందో ఇక ఇట్లాంటి మీడియాలన్నీ ఏకం అయ్యాయి, గత కేసీఆర్ ప్రభుత్వం మీద యుద్ధాన్నే ప్రకటించిన విషయాన్ని చూశాం.నిత్యం కేసీఆర్ సర్కార్‌ని చీల్చి చెండాడాయి. ఈ క్రమంలో ఆయా మీడియాలకు కొన్ని ప్రతిపక్షపార్టీలు, ముఖ్య నేతలు నాడు మద్దతు ఇచ్చాయి. దీంతో సదరు మీడియాలు కేసీఆర్ ప్రభుత్వంపై పోరును మరింత ఉధృతం చేసి జర్నలిజాన్ని ఏ స్థాయిలోకి దిగజార్చిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో జర్నలిజం కట్టుబాట్లను కూడా పక్కన పెట్టి బూతుల దండకాలతో నాటి కేసీఆర్ సర్కార్‌పై దుమ్మెత్తి పోశాయి. కేసీఆర్‌ని ఆయన కుటుంబాన్ని వివిధ ద్వంద్వ అర్థాలతో పిలుస్తూ బూతులు తిట్టడంతో కేసీఆర్ వ్యతిరేక వర్గాలన్నీ ఇలాంటి మీడియాలను బాగా ఆదరించాయి. ప్రతిపక్ష పార్టీలు కూడా తమ శత్రువు కేసీఆర్‌ని బాగా తిట్టేవారికి మద్దతు ఇస్తూ తమ పబ్బం గడుపుకున్న విషయం చూశాం. ఒకరిని చూసి మరొకరు ఇలా రోజూ ఇలాంటి మీడియా సంస్థలు పుట్టుకొచ్చాయి. ఇది నాటి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిన విషయం తెలిసిందే. అనంతరం సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి వార్తలు, కథనాలతో కేసీఆర్ సర్కార్ రోజూ నరకాన్నే చూడాల్సి వచ్చింది.లిక్కర్ స్కాంలో ఎంఎల్‌సి కవితపై అనేక రకాల ట్రోల్స్, వివిధ మీడియాలు ఇచ్చిన కథనాలు జర్నలిజం నైతికను పూర్తిగా మీరిన విషయాన్ని చూశాం. ఈడీ, సిబిఐ వంటి అత్యున్నత కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ లను మినిట్ టు మినిట్ కథనాల రూపంలో అదిగో అరెస్ట్..ఇదిగో సంకెళ్లు..లిక్కర్ రాణి.. అంటూ పెట్టకూడని హెడ్డింగులు పెడుతూ అనేక అంశాలకు విపరీత ప్రచారం ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదంతా కేసీఆర్‌కు వ్యక్తిగతంగా తీవ్రంగా ఇబ్బందికర పరిణామంగా మారడం తెలిసిందే. దీంతో ఇక ఉపేక్షించి లాభం లేదను కుని నాటి కేసీఆర్ సర్కార్ కొందరు జర్నలిస్టు లని జైళ్లకు పంపించింది. ఈ చర్యలపై కొన్ని ప్రతిపక్ష పార్టీలు కేసీఆర్ సర్కార్‌పై దుమ్మెత్తి పోశాయి. ఒకప్పుడు జర్నలిస్టులను అరెస్ట్ చేసినా, జర్నలిస్టులపై దాడులు చేసినా జర్నలిస్టు సంఘాలు రోడ్డెక్కేవి. ప్రభుత్వంపై విరుచుకుపడేవి. కానీ ఇప్పుడు జర్నలిస్టుల సంఘాలు కాకుండా పార్టీలే నేరుగా రంగంలోకి దిగుతున్నాయి. ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారంటూ వివిధ పార్టీల నేతలే గొంతెత్తుతున్నారు. నిజానికి జర్నలిస్టు సంఘాల స్థానంలో రాజకీయ పార్టీలే జర్నలిస్టుల పక్షాన ఎందుకు గొంతు విప్పుతున్నాయనే ప్రశ్న వేయాల్సి ఉన్నది. నిజానికి ప్రజాపక్షం వహించి పూర్తి ప్రజాస్వామ్య పద్ధతుల్లో భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రకారం ప్రభుత్వాల తీరును ఎండగట్టే స్వేచ్ఛ, హక్కు పాత్రికేయులకు ఉన్నది.ఇలాంటి మీడియాలపై కక్షకట్టడం ఏ ప్రభుత్వాలకు తగదు. అయితే ఇక్కడ స్వతంత్రంగా ఉండాల్సిన పాత్రికేయ నిర్వహణ విషయంలో ఎప్పుడయితే వివిధ పార్టీలు, నేతలు పెట్టుబడులు పెట్టి ఆయా మీడియాలకు మద్దతుగా నిలుస్తున్నాయో ఇక జర్నలిజం స్వతంత్రత కనుమరుగైంది. అన్ని మీడియాలపై రాజకీయ పార్టీల ముద్ర పడింది. దీంతో మీడియాలు, జర్నలిస్టు సంఘాల్లో కూడా చీలిక ఏర్పడింది. మన మీడియాలు, మన సంఘాలు అంటూ వారి వారి ప్రయోజనాల కోసం పాటుపడే దుస్థితి ఉన్నది. అయితే స్వతంత్రంగా ఉండాల్సిన మీడియాల విషయంలో ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు జోక్యం పెరిగే కొద్ది మీడియాల స్వతంత్ర మీద ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవు తాయి. ప్రతిపక్ష పార్టీలు, ప్రభుత్వాల కొట్లాటలో మీడియాలు స్వయం కృతాపరాధంతోనో మరో కారణంతోనే ఇరకరాదు. ఉన్నది ఉన్నట్లుగా,, మంచిని మంచిగా, చెడును చెడుగా చూపించేదే మీడియా.. అయితే అట్లాంటి మీడియాలకు ప్రజల నుంచి ఆదరణ తక్కువగా ఉన్నది. బూతులు, సంచలనాలు, అవాస్తవాలు, వ్యక్తిగత అజెండాలతో వార్తలు , కథనాలు ప్రసారం చేసే మీడియాలకే దురదృష్టవశాత్తు కొన్ని వర్గాల నుంచి బాగా మద్దతు దక్కుతోంది. దీంతో ప్రజల మద్దతు మాకు బాగా దక్కుతోంది కావున ఇదే సరియైన విధానం అంటూ హద్దులు దాటి ఇదే అసలు జర్నలిజం అంటూ కొందరు చెలరేగి పోతున్నారు. వాస్తవానికి అలాంటి వారు అర్థం చేసుకోవాల్సిన ముఖ్య విషయం ఒకటున్నది..ఒక నేతనో.. వర్గాన్నో.. పార్టీనో రాయలేని బూతులతో తిడితే ఆయా నేతలు, పార్టీలను వివిధ కారణాలతో ద్వేషించే వర్గాల నుంచి మద్దతు దక్కుతుంది. ఇలా మద్దతు ఇచ్చేవారికి జర్నలిజం కట్టుబాట్లు అనవసరం. వారికి కావాల్సింది మాజీ సీఎం కేసీఆర్‌ని బండబూతులు తిట్టడమో లేక సీఎం రేవంత్ రెడ్డిని రాయకూడని భాషలో ఏకిపారేయడమో కావాలి. ఇలా ఉన్న మీడియాల కథనాలను ఆనందించి తాత్కాలికంగా తమ పగని, ద్వేషాన్ని చల్లార్చుకుంటాయి ఆ వర్గాలు. ఇలాంటివారి ఆదరణ చూసి ఇదే జర్నలిజం అంటే ఎట్లా? జర్నలిజంలో చిన్న బూతుకు కూడా తావు లేదు. కత్తికన్నా కలం పదును అంటారు. ఎందుకంటే ఒక అక్షరంతో ఓ అంశాన్ని ఎంతో పదునుగా రాయవచ్చు. కానీ ఇప్పుడు ఆ పరిధి, డోసు సరిపోకుండా పాఠకులు, ప్రజలకు బూతుల డోస్‌ని అలవాటు చేయడం దురదృష్టకరం. ఇప్పుడు ఈ బూతుల ఫార్ములా కూడా ప్రజలకు ఆనడం లేదు. అధికారులు,నేతల మీద ఎలాంటి ఆధారాలు లేకుండా వార్తలను పెద్ద మీడియాలుగా చెప్పుకునేవారే ప్రసారాలు చేసే స్థితికి దిగజారడం గమనార్హం. ఈ పరిస్థితి దాపురించడానికి అటు ప్రభుత్వాలు, ఇటు ప్రతిపక్షాలు రెండు కారణమే. స్వతంత్రంగా ఉండాల్సిన మీడియాల వ్యవహారాల్లో ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు శృతి మించిన విధంగా జోక్యం చేసుకోవడంతో మీడియాల స్వతంత్రత మసకబారింది. సంచలనం కోసం పరుగెత్తడంలో మీడియాలు విశ్వసనీయత కోల్పోతున్నాయి. ప్రభుత్వాల తీరును ఎండగట్టడంలో స్వీయ నియంత్రణ కోల్పోతున్నాయి. ఆవేశాలు, శాపనార్థాలు, బూతులతో జర్నలిజాన్ని నడిపిస్తానంటే అది జర్నలిజమే కాదు. జర్నలిజానికి ఖచ్చితంగా భావప్రకటనా స్వేచ్ఛ హక్కు ఎంత ఉన్నదో స్వీయ నియంత్రణ అంతే అవసరం. ఈ రెండింటిని సమన్వయం చేసుకుని ముందుకు వెళితేనే పాత్రికేయ స్వతంత్రత మనగలుగుతుంది. ఇట్లాంటి మీడియాల మీద ఏ నియంత ప్రభుత్వాలైనా వేలుపెట్టే సాహసం చేయవు.. అదేవిధంగా జర్నలిజానికి, పార్టీల సామాజిక మాధ్యమాల మీడియాలకు చాలా తేడా ఉన్నది. జర్నలిజానికి పాత్రికేయ ధర్మాలు,, కట్టుబాట్లు.. స్వీయ నియంత్రణ.. విశ్వసనీయత.. .ప్రజా సమస్యలే ప్రధాన సూత్రాలుగా ఉంటాయి. ఇక పార్టీల మీడియాలకు తమ పార్టీ ప్రయోజనాలే ముఖ్యం. స్వీయ నియంత్రణ ఉండదు. విశ్వసనీయత అంత కన్నా ఉండదు.ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ కొందరు ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెడుతోందంటూ గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ తాము అధికారంలో ఉన్నన్నాళ్ళూ ఎంత మంది మీద అక్రమ కేసులు బనాయించింది? ఎంత మంది విలేకర్లను జైలు భోజనం తినేలా చేసింది? ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అక్రమ కేసుల మీద బీఆర్ఎస్‌ని నిలదీసింది వాస్తవం కాదా? ఇలా పార్టీలకు కేవలం తమ పబ్బం గడుపుకోవడమే ముఖ్యం. ఇలాంటి పార్టీల నడుమ ఇరకడమే కొన్ని మీడియాలు చేస్తున్న తప్పిదం. పార్టీ మీడియాలు ఇలాంటి వ్యవహారాల్లో ఇరికితే అది పాత్రికేయం మీద జరిగిన దాడిగా ఎట్టిపరిస్థితుల్లో ఏ పాత్రికేయుడు అంగీకరించడు. పార్టీ పాత్రికేయం, నిఖార్సయిన పాత్రికేయం వేరు వేరు. పార్టీ మీడియాల మీద జరిగిన దాడి పార్టీల కొట్లాటగానే ఉంటుంది..ప్రజా పాత్రికేయం మీద జరిగిన దాడి జరిగే పక్షంలో జర్నలిజం మీద జరిగిన దాడిగా చూడాలి.ఈ రెండు విషయాల నడుమ అర్థ భేదాన్ని గమనిస్తే నేటి పాత్రికేయం ఏ పాత్రికేయమో అర్థమవుతుంది. పార్టీల రాజకీయాల్లో మీడియాలు తమ స్వీయ నియంత్రణ కోల్పోకుండా తమపై ప్రజల్లో విశ్వాసాన్ని సన్నగిల్లకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రశ్నించే పేరుతో తమ పరిధి దాటి జర్నలిజం కట్టుబాట్లను దాటి ఆవేశాలు,బూతులు,శాపనార్థాలతో అవతలి వారిని బాగా ఎండగడుతున్నామనుకుంటే రేపటి రోజు మనల్ని కూడా జనం ప్రశ్నించకమానరు. నేతలు ఇవాళ ఉంటారు..రేపు కనుమరుగవుతారు..కానీ జర్నలిజం మాత్రం సమాజం ఉన్నన్నాళ్లు ప్రజాస్వామ్యానికి కావలిగా నిలవాలి. ఆ విషయాన్ని గుర్తెరిగి స్వీయ నియంత్రణ పాటించి పాత్రికేయ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనాఉన్నది.ఇప్పుడు తాజాగా మహిళా ఐఎఎస్‌పై ఎన్టీవీ వేసిన కథనం కలకలం రేపిన సంగతి తెల్సిందే.ఎలాంటి ఆధారాలు లేకుండా కథనం ఎలా ప్రసారం చేశారనే విమర్శలు సర్వత్రా వ్యక్తమయ్యాఇ.ఒక పెద్ద మీడియాగా చెలామణి అవుతున్న మీడియాలో ఇలాంటి ఫేక్ వార్తలను ఎలా ప్రసారం చేశారు?ఈ వార్తని ఎవరి ప్రోద్భలంతో వేయించారు? యాజమాన్యానికి తెలియకుండా ఈ వార్త ప్రసారం జరిగిందా? అనే ప్రశ్నలు వస్తున్నాయి.ప్రభుత్వానికి దగ్గరగా ఉండే మీడియాలోనే ఇలాంటి వార్త రావడం మరింత అనుమానాలకు తావిస్తోంది.మంత్రులను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి ఇలా వార్తల ప్రసారం జరిగిందనే ప్రచారం కూడా జరుగుతోంది.ఈ పరిస్థితిల్లో ముందుగా ఆ టీవీ ఎండీ,ఎడిటర్‌లను పోలీసులు నిజాయితీగా విచారించాలి.అనంతరం ఆ వార్తకు బాధ్యులు ఎవరనే విషయం తేలిపోతుంది. ఎవరో ముగ్గురు పాత్రికేయులను అరెస్ట్ చేస్తే వచ్చే ప్రయోజనం ఏం ఉండదు? అయితే ఎన్టీవీలో ప్రసారం అయిన విషయంలో అరెస్ట్ అయిన పాత్రికేయులు ఎవరు? వారికి ఈ వార్తతో ఉన్న సంబంధం ఏంటి? అనే విషయాన్ని పోలీసులు ప్రజలకు వివరించాలి.తప్పు ఎవరు చేసినా చట్ట ప్రకారం నడుచుకోవాల్సిందే.అది విలేకర్లయినా? నేతలైనా ఒక్కటే? ఇక ఎలాంటి ఆధారాలు లేకుండా వార్తని ఎలా ప్రసారం చేశారు? ముందు వార్త వేయడం ఎందుకు? తర్వాత క్షమాపణ చెప్పడం ఎందుకు?నిజంగా తమ దగ్గర ఆధారాలు లేవనే విషయం ఎన్టీవీ యాజమాన్యం క్షమాణలోనే రుజువైంది.మరి ఆధారాలు లేకుండా ఒక మహిళా ఐఎస్ అధికారిణితోపాటు మంత్రి పరువు బజారుకీడ్చిన మీడియాపై చర్యలు తీసుకోవాల్సిందే.ఆధారాలు లేకుండా ఇలాంటి తప్పుడు కథనం వేసినప్పుడు ఆ సంస్థ యజమానితోపాటు దానికి కారణమైన విలేకర్లను కూడా ఖచ్చితంగా విచారించాల్సిందే.ఇప్పుడు సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం లోతుగా విచారించి నిజాలను బయటపెడుతుందా? లేక తూతూ మంత్రంగా ఒకరిద్దరి అరెస్ట్‌లను చూపెట్టి సమస్యను సాగదీస్తుందా అనేది చర్చనీయాంశంగా ఉంది.ఇక పెద్ద మీడియాలకు చీమకుట్టినప్పుడే ఈ రాజకీయ పార్టీలు, జర్నలిస్టు సంఘాలు నోరుమెదుపుతాయి.అప్పుడే పాత్రికేయ హక్కులు గుర్తుకొస్తాయి.చిన్న మీడియాలు,చిన్న జర్నలిస్టులపై ప్రతీ రోజూ ఎక్కడో ఓ చోట దాడులు,అక్రమ కేసులు నమోదవుతునే ఉన్నాయి.తాజాగా బెల్లంపల్లిలో ఓ చోటా రాజకీయ నేత అక్కడి టీవీ ప్రతినిధిపై బండ బూతులు తిట్టిన విషయం తెల్సిందే.ఇలాంటి విషయాలమీద ఈ రాజకీయ పార్టీలు,జర్నలిస్టు పేరు పెద్ద సంఘాలు నోరుమెదపవు.కార్పోరేట్ మీడియాలకు,వందల కోట్లుపెట్టి ఏర్పాటు చేసిన మీడియాలకు చీమకుడితే వీరి కండ్లలో కన్నీళ్లు కారుతాయి.మీడియా స్వేచ్ఛ అంటూ ప్రసంగాలు ఇస్తుంటారు.ఇప్పుడు మీడియా స్వేచ్ఛ అంటున్న బీఆర్ఎస్ నేతలు తమ పదేండ్ల కాలంలో ఎంతమందిని అక్రమ అరెస్ట్‌లతో జైళ్లపాలు చేసిన విషయం తెలియదా?అసలు గడిచిన ఎన్నికల్లో కారు పల్టీకొట్టడానికి ఈ అక్రమ అరెస్ట్‌లు కాదా? ఇప్పుడు మీడియా స్వేచ్ఛ అంటూ గగ్గోలు పెడితే అది కేవలం ప్రభుత్వం మీద నిందలు వేసి తమ పబ్బం గడుపుకోవడానికే.ఇక పేరుగొప్ప మీడియాలన్నీ పార్టీ మీడియాలే.ఇందులో ఎలాంటి సందేహం లేదు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వంతపాడుతూ వందలకోట్ల రూపాయలను దండుకోవడమే వీటి పని.వందల కోట్లరూపాయలను వెచ్చించి రంగులు,హంగులతో జర్నలిజాన్ని పార్టీల జర్నలిజంగా మార్చిన మీడియాలకే ప్రభుత్వాలు,నేతలు మోకరిల్లుతున్నారు.ఏం ఉద్దరించారని అలాంటి వారికి మోకరిల్లి తాము ఉన్న పదవులనే మర్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్నారు.పెద్ద మీడియాల పాత్రికేయుల ఇళ్లకు క్యూలుకడుతూ వారిని చంకనెత్తుకుంటున్నారు?ఇలాంటి కార్పోరేట్ మీడియాలు,పార్టీ మీడియాల్లో పనిచేసే పాత్రికేయులకు కోట్లాది రూపాయలు ఎక్కడ నుంచి వస్తున్నాయి? ఖరీదైన కార్లు,విలాసవంతమైన జీవితాలు ఎక్కడ నుంచి వస్తున్నాయి.పైరవీలు,లాబీయింగ్‌లకు అవకాశం ఎవరు ఇస్తున్నారు? ఇలా అనేక ప్రశ్నలకు సమాధానం వెతికితే ఏది మీడియానో? ఎవరికి స్వేచ్ఛనో అర్థమవుతుంది.అయితే ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్‌ని ఖండించాల్సిందే.తప్పుగా వార్తని ప్రసారం చేశామంటూ యాజమాన్యమే ప్రకటన విడుదల చేసినప్పుడు సదరు యజమాని మీద కేసులు నమోదు చేయాలే తప్ప ఉద్యోగులను బాధ్యులను ఎలా చేస్తారు? మరి ఆ వార్తను సేకరించింది,వార్తను ప్రసారం చేసింది ఈ ముగ్గురేనా? యాజమాన్యానికి, ఎడిటర్‌కి తెలియకుండా వార్తని ప్రసారం చేశారా? అనే విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరించాలి? అప్పుడే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసినవారవుతారు? ఒకవేళ యాజమాన్యానికి తెలియకుండా ఈ ముగ్గురే నిర్ణయం తీసుకుని తప్పుడు కథనాన్ని ప్రసారం చేస్తే వెంటనే ఆ ముగ్గురిపై యాజమాన్యం వేటు వేయాలి కదా? అలాకాకుండా అక్రమ అరెస్ట్‌లంటూ వార్తలు ప్రసారం చేయడం ఎందుకు?అన్నింటికన్నా ముఖ్యంగా ఈ వార్త ఛానల్ రేటింగులకోసం వేసిందా? లేక ఇందులో కుట్ర కోణం ఉందా ? అనే విషయమే తేలాలి? ఆ విషయమే సిట్ విచారణలో తేల్చాల్సి ఉంది. మరి ఆ దిశగా ప్రభుత్వం ముందుకు కదులుతుందా? లేక అంటిన మరకను తుడుచుకోవడానికే పరిమితం అవుతుందా? అనేది తేలాల్సి ఉంది.






**మనం చూసింది, విన్నది సమంజసమయితే అది వార్తే. ఈ పద్దతి ఒకప్పటి జర్నలిజం. నేరుగా చూసినా.. చూడ కున్నా.. విన్నా.. వినకున్నా అది ఇప్పుడు సంచలన వార్త. ఇదే నేటి జర్నలిజం. ఒక ఇద్దరు అత్యున్నత స్థాయి నేతలు ఏకాంతంగా చర్చించుకుంటే వారిద్దరు చర్చించుకున్న అంశాలు 5 నిమిషాల్లో ఇదిగో వారిద్దరు ఇలా మాట్లాడుకున్నారు అంటూ ఒక కథనం మీడియాల్లో దర్శనమిస్తుంది. అది నిజమా కాదా? అనవసరం.**

మానసాని కృష్ణా రెడ్డి
8074124190

## విద్యా విధానాలు వర్సెస్ ప్రభుత్వ విధానాలు

# సర్కారు బడుల వినాశనం

**భారతదేశంలో** విద్యను ముఖ్యంగా మూడు దశల్లో వర్గీకరించాలి. అది ఒకటి జాతీయ విద్యా విధానం (1968) అందులో అధికంగా విశ్వ విద్యాలయ విద్య గురించి ప్రస్తావన ఉంది. విద్య ఇంకా అందుబాటులోకి రాలేదు. స్వాతంత్ర్య సమయంలో 13 శాతంగా ఉన్న అక్షరాస్యత 27 శాతానికి మాత్రమే చేరుకున్నది. ఇక విద్యావ్యవస్థలో మేలి మలుపుగా భావించే కొఠారి కమిషన్‌తో పాటు రెండవ జాతీయ విద్యా విధానం (1986) త్రిభాషా సూత్రం, విద్య ప్రాథమిక హక్కు, విశ్వజనీన సార్వత్రిక విద్య, తదనంతర కాలంలో విద్యాహక్కు చట్టం, పాఠశాలల అందుబాటు, ఆపరేషన్ బ్లాక్ బోర్డు వంటి అనేక సంస్కరణలు అమలులోకి వచ్చాయి. కానీ విద్యకు జాతీయ స్థూల ఉత్పత్తిలో కనీసం 6 శాతం కేటాయింపులు ఆయా ప్రభుత్వ విధానాల్లో ఆవిరిపోయాయి. సిఫారసులు విభిన్నంగా స్వీకరించబడి ఏ రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాల ప్రాధాన్యతల మేరకు మాత్రమే అమలు చేయబడ్డాయి. ఫలితంగా నేటికి 73 శాతం అక్షరాస్యత, కనీస సౌకర్యాలు లేని పాఠశాలలు, బాల కార్మికులు, కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఇలా అనేక సమస్యలు లార్డ్ మెకాలే విద్యను కనుమరుగు చేయలేకపోయాయి. ఇక ప్రస్తుతం మూడవ జాతీయ విద్యా విధానం (2020) తర్వాత సంవత్సరం నుండి అమలులోకి వచ్చినప్పటికీ రాష్ట్రాలు ఇంకను స్వీకరించలేదు. కర్ణాటక తో పాటు కొన్ని కేంద్రపాలిత ప్రాంతాలు మొదటగా స్వీకరించి, తదనంతరం మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ అస్సాం మహారాష్ట్ర రాజస్థాన్ చత్తీస్గఢ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు నూతన విద్యా విధానంలోని అసంబద్ధతలను ఒకవైపు విమర్శిస్తూనే కేంద్ర నిధుల కోసం ఆచరిస్తున్నామని ప్రకటించాయి. అయితే నిజానికి అమలు ప్రారంభం కాలేదు. ఎలాగూ ఉమ్మడి జాబితా అంశం కనుక ఆయా రాష్ట్రాలు స్థితిగతులకు, సంస్కృతికి, అక్కడి విద్యా ప్రగతికి అనుగుణంగా మార్పులు చేయాలని ఇంకా రాష్ట్రాలు యోచనలోనే ఉన్నాయి. విద్యా విధానం రద్దు చేయాలని మొండి పట్టు మినహా ఉపాధ్యాయ సంఘాలు మొదలు విద్యాభిమానులు, మేధావులు ఇలాంటి ఒక విధానం ఆచరిద్దామని ఓ ప్రతిపాదన ముందు ఉంచినది లేదు. అటు ప్రభుత్వాలు ఓ సదస్సు లేదా సంప్రదింపులు చేసి చర్చించేది లేదు. ఫలితంగా ప్రభుత్వ విద్య ముప్పావుల శాతం ప్రైవేట్ మరియు కార్పొరేట్ చేతుల్లోకి కులాసాగా వెళ్లిపోయింది. ఏ అస్తిత్వం కోసమైతే 60 ఏళ్ల ప్రాణ త్యాగాలతో శాంతి పోరాటం రాష్ట్రం కోసం జరిగిందో ఆ ఉద్దేశం నెరవేరలేదు. తెలంగాణ రాష్ట్రంలో విద్య నేటికి చైతన్య, నారాయణల చేతుల్లోనే ఉంది. ఇలా విద్య నిరంతరంగా ఆయా రాజకీయ ప్రయోజనాల కోసం ఓ ప్రచార వస్తువుగా మారిందే తప్ప, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రణాళిక చేయబడలేదు. రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తల పిల్లలందరూ విదేశాల్లోనూ విద్యనభ్యసించి కొలువులు చేస్తున్నారు. ఎటోచ్చి సమస్య దిగువ తరగతికి మాత్రమే. ఓటు బ్యాంకు గా వీళ్ళు ఇలాగే ఉండాలంటే వీళ్లంతా అంబేద్కర్ గా ఎదగకుండా జరుగుతున్న అదృశ్య కుట్ర ఈ సర్కారు బడుల తంతు. అటు ప్రైవేటు పాఠశాలలపై నియంత్రణ సడలించి దిగువ తరగతి ఆర్థిక కోరల్ని అడ్డగోలుగా పాలకులు పీకి వేస్తూనే ఉన్నారు. ఇది నిరంతరంగా జరుగుతూనే ఉంటుంది. దీన్ని అడిగే దిక్కులేదు, ఇకపై ఉండదు కూడా. మనుషుల పరిధి దినదినం కుంచించుకపోతూనే ఉంది. పోరాడితే పోయేదే ముందన్న నినాదం సమాజంలో అంతరించిపోతున్నది. బాధ్యతలు విస్తారంగా విస్మరించబడుతున్నాయి.

**నేటి (దు)స్థితి :**

తెలుగు రాష్ట్రాల విభజన సమయంలో మన రాష్ట్రంలో సుమారు 30,000 ఉన్న ప్రభుత్వ పాఠశాలలు నేడు 26,000 కు చేరుకున్నాయి. అందులో 2081 జీరో స్కూల్ లను ఇటీవల మూసివేశారు. 10లోపు లేదా 10 విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలలు సుమారు 3000 ఉండొచ్చని ఒక అంచనా. దేశంలోని జీరో స్కూళ్లలో 70 శాతం తెలంగాణ మరియు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నట్టుగా ఇటీవల కొన్ని గణాంకాలు బహిర్గతమయ్యాయి. నల్గొండ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో అత్యధిక జీరో స్కూళ్ళు ఉండడం వెనక మతలబు మాత్రం ఎవ్వరూ పరిశోధించడం లేదు. టీచర్లు సరిగ్గా పనిచేయడం లేదని ప్రభుత్వాలు, ప్రభుత్వం సరయిన వసతులు, వనరులు కల్పించడం లేదని ఉపాధ్యాయ వర్గాలు పరస్పర ఆరోపణలు చేసుకోవడం మినహా కారణం కనుక్కోవడం లేదు. బాధ్యతగల విద్యార్థి సంఘాలు రాజకీయ జెండాలు నీడన వారి చేతుల్లో పావుల్లాగా వ్యవహరించడం తప్ప రాబోయే తరాలకు ఆసరా కావాలన్న స్పృహ ఒక్క శాతం కూడా కనపడటం లేదు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని వసతులు, బడులకు రంగులు, పిల్లలకు బల్లలు, గ్రీన్ బోర్డులు వచ్చి పాఠశాలలు పాకల్లాగా కాకుండా కొంచెం నయంగా కనబడుతున్నాయి. కానీ విద్యార్థులు ఉన్న చోట సార్లు లేక, విద్యార్థులు లేని చోట్ల అదనపు టీచర్ నుండి వ్యవస్థ ఇంకా అస్తవ్యస్తంగానే ఉంది. దాన్ని సవరించే చిత్తశుద్ధి అటు ప్రభుత్వాలకు, ఇది సంఘాలకు లేదు. ఎంతసేపు విద్యా హక్కు చట్టం, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి పేరిట కాలక్షేపం జరుగుతూ నాణ్యమైన విద్య పాలిట విద్యాహక్కు చట్టం కాలయముడిగా మారుతున్నది. పిల్లలు లేని పనికి సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులను కేటాయించిన సందర్భాలు కోకొల్లలు. వాళ్లను డిప్యూటేషన్ వేస్తే వద్దని పైరవీ చేయడం, వారిని నగరంలో కోరుకున్న చోటులో కూర్చోబెట్టమని శాసనసభ్యులు, మంత్రులు ఒత్తిడి చేస్తుండడం మన విద్యా వ్యవస్థ దౌర్భాగ్యం.



**అనాదిగా స్వతంత్ర భారతంలో జాతీయ విద్యా విధానాలు ప్రబోధించిన, సూచించిన ఏ అంశాలు ప్రభుత్వాలు అనుసరించలేదు. అలా అనుసరించి ఉంటే ఈపాటికి ప్రభుత్వ విద్య అత్యంత మెరుగైన దిశగా ఉండేది. విద్యా విధానాలు మరియు ప్రభుత్వ విధివిధానాలు సమాంతరంగా సాగని కారణంగా, సమాజ పోకడల కనుగుణంగా సంస్కరణలు జరగని ఫలితంగా సర్కారు విద్య సడుగు లిరిగిన దుస్థితి ఇంకా కొనసాగుతూ పాఠశాలలో సర్వనాశనమైన తీరు చరిత్రలో నిలిచిపోయింది.**

**తెలంగాణ విద్యావిధానం :**

ప్రభుత్వం ఏర్పడగానే విద్యా కమిషన్ ఏర్పాటు చేయడంతో విద్యకు మంచి రోజులు వస్తున్నాయని అందరూ ఆశపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో "నాడు నేడు" పేరుతో సర్కార్ బడులకు మహర్దశ పట్టించిన వ్యక్తిని చైర్మన్‌గా పెడితే సంబరపడ్డారు. ఉన్న 22 రకాల పాఠశాలలకు అదనంగా ఇంటిగ్రేటెడ్ అన్నారు. మరో కమిటీని తెలంగాణ విద్యా విధానం కోసం ఏర్పాటు చేశారు. అది నత్తనడక నడుస్తున్నది. ఏడికి ప్రత్యక్ష భాగస్వాములతో, ప్రజల ఆకాంక్షలతో సంప్రదింపులు సాగలేదు. మరోవైపు ఉన్న వ్యవస్థలోనే సర్వీస్ నిబంధనలు లేక పాతికేళ్లు దాటి పరిష్కారం కానీ పంచాయతీలు పుట్టెడు ఉండగా, ఇంటర్ విద్య విలీనం, నాలుగు అంచెల విద్యా వ్యవస్థ అంటూ ఆ దిశగా అడుగులు పడకపోవడం, మరొకవైపు పాఠశాలలను, ఉపాధ్యాయులను హేతుబద్ధీకరణ పేరుతో కుదించాలని చూడడమంటే సర్కార్ విద్యను కుంచిచడమే అవుతుంది. 317 జీవో ఒక రావణ కష్టమైన రగులుతూనే ఉంది. కొంత ఉపశమనం కల్పించాలని ప్రజా ప్రభుత్వం స్పౌస్ కేసుల్లో కొందరిని వెనక్కి తీసుకురాగా, కొత్తగా జిల్లాలు మండలాల హేతుబద్ధీకరణ మరింత ఆందోళనలను రేకెత్తిస్తున్నది. జిల్లాల సంఖ్యను పేర్లను మార్పు చేయమని హామీ ఇస్తున్న ప్రభుత్వం ఏం చేయబోతున్నదో ఎవరికి నమ్మకం లేదు. సొంత జిల్లాలకు పంపిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన అంశం రెండేళ్లయినా అధిగతి లేక పోవడంతో ప్రస్తుతం ఇస్తున్న హామీలపై భయాందోళనలు నెలకొంటున్నాయి. 190 జీవో పేరుతో డిప్యూటేషన్లు ఇస్తామన్న సర్కారు ఆ ఊసు మరిచిపోయింది. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించబోయే జన గణన ఎలాంటి బ్రేక్ వేయనున్నదో, తెలంగాణ విద్యా విధానం ఒకవైపు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ మరొకవైపు, పాఠశాలలు ఉపాధ్యాయుల హేతుబద్దీకరణ ఇంకొక వైపు ఉక్కిరిబిక్కిరి చేస్తూనే ఉన్నాయి. ఏది ఏమైనా అనాదిగా స్వతంత్ర భారతంలో జాతీయ విద్యా విధానాలు ప్రబోధించిన, సూచించిన ఏ అంశాలు ప్రభుత్వాలు అనుసరించలేదు. అలా అనుసరించి ఉంటే ఈపాటికి ప్రభుత్వ విద్య అత్యంత మెరుగైన దిశగా ఉండేది. విద్యా విధానాలు మరియు ప్రభుత్వ విధివిధానాలు సమాంతరంగా సాగని కారణంగా, సమాజ పోకడల కనుగుణంగా సంస్కరణలు జరగని ఫలితంగా సర్కారు విద్య సడుగు లిరిగిన దుస్థితి ఇంకా కొనసాగుతూ పాఠశాలలో సర్వనాశనమైన తీరు చరిత్రలో నిలిచిపోయింది. నైపుణ్యాల ప్రాధాన్యతగా ఎలాంటి పాఠశాలలు కొలువు తీరనున్నాయో, నాణ్యమైన విద్యకు ఎలాంటి భరోసా ప్రభుత్వం కల్పించనున్నదో, ఉపాధ్యాయుడి అస్తిత్వం ఏ మేరకు భద్రంగా నుండనున్నదో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మన ముందున్నది.

**దాసరి శ్రీధర్**
LFLHM
కరీంనగర్